నమస్తే తెలంగాణ

వనపర్తి

వాతావరణం
గరిష్ఠం 29.0^{0}
కనిష్ఠం 15.8^{0}

ఆదివారం 31, డిసెంబర్ 2017 ntnews.com ntwanparthy.com పేజీలు : 16

You think you're smart ?

For Feedback... vijetha.nt@gmail.com



విజేత

JUNIOR INTER ENGLISH

GRAMMAR

Correction of sentences

1) One should look after her parents.
2) You have to agree for my proposals,
3) Children below six are prohibited to enter the hall,
4) Each of them were given a gift,
5) I am forty years.
6) They asked me what was my name
7) Your information's are wrong.
8) He has bought expensive furniture's.
9) Children should learn the alphabets with joy.
10) He has deep knowledge's of various fields.
11) The sceneries of Darjeeling are very beautiful.
12) One of my classmates are a doctor.
13) Neither of the girls are absent.
14) North Indians take rotis for the lunch.
15) Every men are responsible for this situation.
16) Neither Parimala nor Nethajiare interested in politics.
17) She is more shorter than her brother.
18) As there are only few students, I can interact with them easily.
19) Everest is the most highest of all the mountains in the world.
20) My all friends are very active.
21) Gandhi is more truthful than any political leader.
22) Eat at least an fruit daily.
23) Suma is an popular anchor.
24) I wait for a hour.
25) Bring five dozens oranges and distribute them to the students.
26) Sun rises in east.
27) When he was trying to explain the problem, his friend disturbs him.
28) They are staying in the same flat for the last many years.
29) How long are you waiting here?
30) He is interested to do a job.
31) They have moved to the new house last week.
32) I am too happy to meet you.
33) The tiffin is very hot to eat.
34) He walks very fastly.
35) We don't hardly believe it.
36) They don't do anything careful.
37) Raghu is my older brother
38) The tiffin is very hot to eat.
39) The police has caught the smugglers.
40) You have to agree for my proposals.
41) Children below six are prohibited to enter the hall.
42) Unity is important between people.
43) The property was divided between the four brothers.
44) I prefer fruits than sweets.
45) He is afraid with darkness.
46) We should not feel superior than others.
47) Either/you must take up a job or start a business.
48) Neither she drinks tea nor coffee.
49) Urban life is as busy like a machine.
50) They asked me that where SBI was.
51) They asked me what was my name.
52) Unless you don't concentrate, you don't understand anything.
53) Each of them were given a gift.
54) This article is made with cotton.
55) The doctor advised him that not to eat oily food.
56) We look forward to meet the minister.
57) Measles are a dangerous disease.
58) Both my Brother-in-laws are working in the USA.
59) Husband and wife should love one another.
60) Keep your surrounding clean.
61) Mouses have spoiled the crop.
62) When I returned back home, I was hungry and tired.
63) I know them for the last many years.
64) The collector discussed about the problems of the villagers.
65) He is not remembering numbers.
66) You have to agree for my proposals.
67) Why does she hate classical music?
68) Students had better to ask questions in the class room.
69) My friends made me to stay there.
70) It is raining since yesterday.
72) Some students come lately to college every day.
73) I reached there before two hours.
74) If cleanliness will be maintained, we will be healthy.
75) We had seen them two weeks ago.
76) The water has overflown the bank in many places.
77) He has hanged his coat to a nail.
78) All banks are kept open from 10.30 am and 4 pm.
79) If she is felicitated, she would have felt happy.
80) He is not an expert in grammar, isn't it?
81) We saw him to do the work.

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



Missing letters :

1) Va.....ey
2) Sold.....rs
3) Mo.....er
4) Va.....ey
5) Dec.....ving
6) Mano.....vres
7) Cu.....ing
8) Ru.....ish
9) Be.....ar
10) Char.....t
11) Sca.....ered
12) Gla.....e
13) Rec.....ve
14) En.....gh
15) Car.....r
16) No.....algia
17) Mi.....le
18) O.....ur
19) S.....edule
20) Ind.....d
21) Su.....ess
22) Ach.....ve
23) Anc.....nt
24) Tra.....ic
25) B.....uty
26) Lau.....ter
27) N.....ghbour
28) Hu.....y
29) R.....sonable
30) Emi.....ions
31) Spr.....d
32) Br.....thing
33) W.....ght
34) Mosq.....
35) W.....pons
36) Su.....enly
37) Fr.....nd
38) Fu.....iture
39) N.....ther
40) Br.....f
41) Sh.....ld
42) Cr.....d
43) Th.....f
44) Gr.....f
45) L.....sure
46) C.....ling
47) S.....ze
48) L.....rels
49) A.....ommodation
50) Th.....der
51) Sy.....able
52) Vill.....n
53) T.....cher
54) Sl.....pless
55) O.....ur
56) Enc.....rage
57) W.....nded
58) Mi.....le
59) D.....th
60) Rigor.....s
61) T.....tion
62) Ro.....ery
63) Tr.....d

key

Correction of Sentences

1. One should look after one's parents
2. You have to agree to my proposals
3. Children below six are prohibited form/against enter the hall
4. Each of them was given a gift
5. I am forty years old
6. They asked me what my name was
7. your information are wrong
8. He has bought expensive furniture
9. Children should learn the alphabet with joy
10. He has deep knowledge of various fields
11. The scenery of Darjeeling is very beautiful
12. one of my classmates is a doctor
13. Neither of the girls is absent
14. North Indians take rotis for lunch
15. Every man is responsible for this situation
16. Neither parimala nor Nethaji is interested in Politics
17. she is shorter than her brother
18. As there are only a few/fewer students, I can interact with them easily
19. Everest is the highest of all the mountains in the world
20. All my friends are very active
21. Gandhi is more truthful than any other political leader
22. Eat at least a fruit daily
23. Suma is popular anchor
24. I wait for all hour
25. Bring five dozen oranges and distribute them to the students
26. The sun rises in the east
27. When he was trying to explain the problem his friend disturbed him
28. They have been staying in the same flat for the last many years
29. Have you been waiting here
30. He is interested in doing a job
31. They moved the new house last week
32. I am very happy to meet you
33. The tiffin is too hot to eat
34. He walks very fast
35. We hardly don't believe it
36. They don't do anything carefully
37. Raghu is my elder brother
38. The tiffin is too hot to eat
39. The police have caught the smugglers
40. you have to agree to my proposals
41. Children below six are prohibited from/against enter the hall
42. Unity is important among people
43. The property was divided among the four brothers
44. I prefer fruits to sweets
45. He is afraid of darkness
46. we should not feel superior to others
47. You must take up either a job or start a business
48. She drinks neither tea nor coffee
49. Urban life is as bury as a machine
50. They asked me where SBI was
51. They asked me what my name was
52. Unless you concentrate, you can't understand anything
53. Each of them was given a gift
54. This article is made of cotton
55. The doctor advised him not to eat oily food
56. We look forward meeting the minister
57. Measles is a dangerous disease
58. Both my brother-in-law are working in the USA
59. Husband and wife should love each other
60. Keep your surroundings clean
61. Mice have spoiled the crop
62. When I returned home, I was hungry and tired
63. I knew/have known them for the last many years
64. The collector discussed the problems of the villagers.
65. He does not remember numbers
66. You have to agree to my proposals
67. Why did she hate classical music
68. Students had better ask questions in the classroom
69. My friends made me stay there
70. It has been raining since yesterday
71. ....
72. Some students come late to college every day
73. I reached there after two hours
74. If cleanliness is maintained, We will be healthy
75. We saw them two weeks ago
76. The water has overflown form the bank in many places
77. He has hung his coat to a nail
78. All banks are kept open form 10.30 am to 4 pm
79. If she had felicitated, she would have felt happy
80. He is not an expert in grammar, Is he?
81. We saw him do the work.

MISSING LETTERS

1.Valley
2. Soldiers
3. Mooter
4. Valley
5. Deceiving
6. Manoeuvres
7. Cunning
8. Rubbish
9. Beggar
10. Chariot
11.Scattered
12. ----
13. Receive
14. Enough
15. Career
16. Nostalgia
17. Middle
18.Occur
19. Schedule
20. Indeed
21. Success
22. Achieve
23. Ancient
24. Traffic
25. Beauty
26. Laughter
27. Neighbour
28. Hurry
29. Reasonable
30. Emissions
31.Spread
32. Breathing
33.Weight
34. Mosque
35.Weapons
36. Suddenly
37.Friend
38. Furniture
39.Neither
40. Brief
41.Should
42. Crowd
43.Thief
44. Grief
45.Leisure
46. Cooling
47.Seize
48. Laurels
49.Accommodation
50. Thunder
51.Syllable
52. Villain
53.Teacher
54.Sleepless
55.Occur
56. Encourage
57.Wounded
58. Middle
59.Death
60. Rigorous
61.Tuition
62. Robbery
63.Trend

నమస్తే తెలంగాణ

వనపర్తి

వాతావరణం
గరిష్ఠం 29.0°
కనిష్ఠం 15.8°

ఆదివారం 31, డిసెంబర్ 2017 ntnews.com ntwanparthy.com పేజీలు : 16

- బలమైన శక్తిగా టీఆర్ఎస్ పార్టీ
- విస్తృతంగా పార్టీలో చేరికలు
- వరంగల్ సభతో నూతనోత్సాహం
- ఉనికి కోల్పోయిన టీడీపీ
- పార్టీ పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ
- ప్రజాగర్జనల పేరుతో సభలు
- పార్టీ మారిన రేవంత్
- సందిగ్ధంలో నాగం..
- పాదయాత్రతో సరిపెట్టిన సీపీఎం
- బస్‌యాత్రతో సర్దుకున్న సీపీఐ
- నామమాత్రపు కార్యక్రమాలతో బీజేపీ..
- నిరంతరం ప్రజలతో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- అభివృద్ధి పనులతో మంత్రుల పర్యటనలు





2017 యాది
పొలిటికల్ రౌండప్

టీఆర్ఎస్.. ప్రభంజనం

08 & 09

ఇతర పార్టీల కార్యకర్తలు, నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరని రోజంటూ లేదు. రాజకీయాలు లేవు.. ఎన్నికలు అంతకంటే లేవు.. అయినా ఏ డాది పొడవునా టీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. గత రెండేళ్ల కంటే ఇప్పుడు మరింత బలమైన శక్తిగా టీఆర్ఎస్ పుంజుకుంది. ఉద్యమ కాలం లో కేవలం ప్రజలే నాయకులుగా ఎదిగిన టీఆర్ఎస్.. నేడు నియోజకవర్గ స్థాయిలో పటిష్టమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. 9 మంది ఎమ్మెల్యేలుంటే, వారిలో ఇద్దరు మంత్రులుగా, మరొకనేత కేబినెట్ ర్యాంకుతో అధికార పార్టీ నుంచి ఉమ్మడి పాలమూరులో ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి నలుగురు ఎమ్మెల్యేలుండగా, జిల్లాలో పార్టీని పరిరక్షించుకునే చర్యలకు ఇటీవల శ్రీకారం చుట్టారు. ఉన్నట్టుండి రేవంత్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరడంతో రెండు రకాల అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అంతంతగా ఉన్న టీడీపీ పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. పాదయాత్రతో సీపీఎం, బస్‌యాత్రతో సీపీఐలు సరిపెట్టుకుంటే.. బీజేపీ కూడా నామమాత్రపు కార్యక్రమాలతో మమ అనిపించింది. టీఆర్ఎస్ మినహా, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, సీపీఎం, సీపీఐలు ఎలాంటి మైలేజీ లేకుండానే 2017 కు బైబై చెప్పేశాయి..

- వనపర్తి, నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి

రైతు గర్వించేలా వ్యవసాయాన్ని తీర్చిదిద్దుతాం..



- సవాయిగూడెం గ్రామానికి సాగునీరు తాగు నీరు అందించే వరకు శ్రమిస్తా..
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- దేవాలయ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు
- రామాలయం భూమి పూజలో పాల్గొన్న నిరంజన్‌రెడ్డి

16



జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

బాలల హక్కుల పరిరక్షణలో గ్రామస్థాయి కమిటీలదే ముఖ్యమైన పాత్ర

- అవగాహనతోనే సాంఘిక దురాచారాలు రూపుమాపవచ్చు
- బాలల హక్కుల పరిరక్షణ కోసం మండలాల వారీగా కో-ఆర్డినేటర్లు
- క్షేత్ర స్థాయిలో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి
- కలెక్టర్ శ్వేతామహంతి

16

త్వరలోనే ఖిల్లాకు సాగునీరు

- ఘణపురం బ్రాంచ్ కెనాల్ పనుల నిరంతరం పర్యవేక్షణ
- సాగునీటితోనే రైతులకు భరోసా
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

16

చేనేత హస్త కళలతో నిరుద్యోగులకు ఉపాధి

- హైదరాబాద్ కేంద్రంగా 40 మంది సభ్యులతో హస్త కళా కేంద్రం ప్రారంభం
- దేశంలోని తెలంగాణ రాష్ట్రంతో పాటు మరో 6 రాష్ట్రాలలో విక్రయాలు

14

మరుగుదొడ్ల నిర్మాణాలను.. వేగిరం చేయాలి

- డీఆర్‌డీవో గణేష్

పాన్‌గల్: త్వరితగతిన మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని డీఆర్‌డీవో గణేష్ అన్నారు. శనివారం మండలంలోని దవాజిపల్లి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణాల అమలుతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత కార్యక్రమంలో భాగం గా మరుగుదొడ్లను నిర్మించుకుంటే ప్రభుత్వం రూ. 12 వే లు అందిస్తుందన్నారు. ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, సర్పంచు ఠాకూర్‌నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో గణేష్



టీకాలు వేసేందుకు సిద్ధమైన వైద్య సిబ్బంది

గాలికుంటు నివారణకు టీకాలు

వీపనగండ్ల: చలికాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగానే టీకాలు వేయించాలని మండల పశువైద్యశాల అధికారి విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పుల్గర్‌చర్ల గ్రామంలో గాలికుంటువ్యాధి నివారణకు పశువులకు ముందస్తుగా టీకాలు వేయడం జరిగిందన్నారు. గాలి కుంటు వ్యాధి ప్రధానంగా వానకాలం, చలికాలంలో వ్యాపించడం జరుగుతుందన్నారు. చలి కాలంలో గడ్డి తిన్న ప్పుడు పశువుల మూతి దగ్గర చర్మానికి గుచ్చుకోవడంతో చలి తీవ్రత వలన గాయంగా మారే అవకాశం ఉంటుంది. దీంతో గాలి ద్వారా వైరస్ సోకడంతో పక్కనున్న పశువులకు కూడ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ వ్యాధి వ్యాపించడం వలన మేత మేయడానికి పశువులకు ఇబ్బందిగా ఉండడం తో బక్కచిక్కిపోతాయి. శుక్రవారం కల్వరాల, గోపల్‌దిన్నె గ్రామాలలో కూడ టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సత్యం, నాగరాజు, శివరాములు పాల్గొన్నారు.

రాయితీ పైపులను సద్వినియోగం చేసుకోవాలి

పాన్‌గల్: ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ పైపులను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరిత అన్నారు. శనివారం మండలంలోని మాందాపూర్, దొండాయిపల్లి గ్రామాలలో గ్రామ సభల ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి కృషి సంచార యోజన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వివిధ రకాల సబ్సిడీలలో స్ప్రింక్లర్ పైపులను అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. వర్షాధార పంటలు సాగుచేసుకొని అధిక దిగుబడులు పొందాలని ఆమె సూచించారు. సమావేశంలో సర్పంచ్ రాములు, సాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏవో హరిత

ఎరుకలను ప్రభుత్వం ఆదుకోవాలి

శ్రీరంగాపూర్: ఎరుకల కులాన్ని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని వన పర్తి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య కోరారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల ఎరుకల కులస్తులతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేసారు. అన్ని గ్రామాల ఎరుకల కులస్తులతో శ్రీరంగాపూర్ మండల సొసైటీని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కులాలకంటే ఎరుకల కులం అభివృద్ధిలో వెనుకబడివుందని ప్రభు త్వం గుర్తించి వారిని ఆదుకోవాలని ఆయన కోరారు. మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, బ్యాంకు రుణాలు అందించాలని ఆయన ప్రభుత్వా న్ని కోరారు.ఎరుకలమంతా కలిసికట్టుగా ఉండి అభివృద్ధి దిశగా వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి శ్యాం కుమార్, ప్రచార కార్యదర్శి వెంకటయ్య, యువజన అధ్యక్షుడు శివకుమార్, మండల నాయకులు లక్ష్మయ్య, శేఖర్, బాలస్వామి, చిన్న ముత్తయ్య, వెంకటయ్య, తిరుపతి, పెద్ద బాలస్వామి, బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎరుకల కులస్తులతో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య

తెగుళ్ల బారినపడకుండా పంటలను రక్షించుకోవాలి


పంటతెగుళ్లను పరిశీలిస్తున్న ఏవో ఢాకేశ్వర్‌గౌడ్

వీపనగండ్ల: ప్రస్తుత సీజన్‌లో సాగు చేస్తున్న వరి, వేరుశనగ పంటలకు తెగుళ్లు సోకకుండా వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి ఢాకేశ్వర్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కల్వరాల గ్రామంలో సాగుచేసిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరి పంటకు ఆకు ముడత తెగులు, తాటి ఆకు తెగులు వ్యాపించడం జరిగిందన్నారు. వీటి నివారణ కోసం లీటరు నీటిలో 2మి.లీ క్వినాల్ ఫాస్, లేదా 2మి.లీ ప్రొఫెనోపాస్ కలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా వేరుశనగ పంటలో ప్రధానంగా వ్యాపించిన పొగాకు లద్దె పురుగు నివారణ కోసం ఎకరాకు 200 మి.లీ నోవాల్‌రాన్, ఆకుముడత తెగులు నివారణ కోసం ఎకరానికి 300 గ్రాముల ఎసిపేట్‌ను 200 లీటర్లలో, ఆకుమచ్చ తెగులు నివారణ కోసం 1లీటర్ నీళ్లలో 1 గ్రాము హెక్స కొనజోల్ కలిపి పిచికారి చేయాలని ఆయన సూచించారు.

చలి తీవ్రత నుంచి నారుమళ్లను కాపాడుకోవాలి

- ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ

పెబ్బేరు రూరల్: ప్రస్తుత యాసంగి వరి పంటలు సాగుచేసుకొనే రైతులు నారుమళ్లను చలితీవ్రత నుంచి కాపాడుకోవాలని మహబూబ్‌నగర్ ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ అన్నారు. శనివారం పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో యాసంగి నారుమడులలో చలిప్రభావం-యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ సెంటు వరినారు మడికి పది కిలోల ఫాస్ఫరస్ ఎరువును వేసుకోవాలని సూచించారు. ఆకు కొనలు పసుపురంగుగా మారితే చిలేటెడ్ జింక్ వంద గ్రాములు పిచికారి చేయాలని, ఆకులు తెల్లగా ఉండి రసం పీల్చేసినట్లుగా ఉంటే కార్బాఫ్ హైడ్రోక్లోరైడ్ 50 గ్రాములు పిచికారి చేయాలని వివరించారు. నారును ప్రధాన పొలంలో నాటే సమయంలో నారుకొనలు తుంచివేసి నాట్లు వేసుకోవాలని, ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల కాలి బాటలు చేసుకోవాలని తెలిపారు. దీని వల్ల తెగుళ్లు, పురుగులు వ్యాపించే అవకాశం తక్కువగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయాధికారి సుజాత, విస్తరణ శాస్త్రవేత్త అరుణ, మండల వ్యవసా యాధికారి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.


రంగాపురంలో మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణ


ధర్మదీక్ష గోడ పత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

ధర్మ దీక్షను విజయవంతం చేయండి

వీపనగండ్ల: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాల భద్రతకు ప్రమాదకరంగా పరిణమించిన సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్షను విజ యవంతం చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈఏ మండలాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి సత్యనారా యణలు మాట్లాడుతూ మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులు గజ్వేల్‌లో నిర్వహించనున్న ధర్మ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.


శ్రీరంగాపూర్: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీరంగాపూర్: స్థానిక జడ్పీహెచ్‌ఎస్‌లో శనివారం పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణతోపాటు, సీపీఎస్ ఆయుత ధర్మదీక్ష గోడపత్రికను ఎంఈవో జయరాములు విడుదల చేసారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వరప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, మండల అధ్యక్షుడు శివశంకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి చెన్నరాములు, రంగన్న, ఉపాధ్యక్షురాలు జ్యోతి. కార్యదర్శి రవి, కురుమయ్య, చంద్రశేఖర్, రాజు, గోవర్ధన్‌గౌడ్, నరేష్, రాజేందర్, సదియాబేగం, వెంకటేశ్వరమ్మ, తిమ్మప్ప, ఈశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


వీర క్షత్రియ సేవా సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వీర క్షత్రియ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వీపనగండ్ల: మండలంలోని కల్వరాల గ్రామ తొగుట వీర క్షత్రియ సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీర క్షత్రియ సేవా సంఘం గ్రామాధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంఘటితంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో రామకృష్ణ, శ్రీరాములు, మద్దిలేటి, బాలనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగసభ గోడ పత్రికలు విడుదల

వీపనగండ్ల: సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ నవ నిర్మాణ వేదిక ఆధ్వర్యంలో జనవరి 4న కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న బహిరంగసభ గోడ పత్రికలను మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో వేదిక నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాంచంద్రయ్య, మధు, రవి, మహేష్, ఖాజా, రాజు పాల్గొన్నారు.

నేడు డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు

కొత్తకోట : పట్టణ కేంద్రంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం తెల్లవారుజాము 5 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ రవికాంతరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ రోహిణీప్రియదర్శిని ఆదేశాల మేరకు పట్టణ, గ్రామాలలో ని వీదులలో డ్రంక్ ఆండ్ డ్రైవ్ టెస్ట్‌లను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలు నిర్వహించు సమయంలో వీడియో రికార్డు చేయ్యబడుడని, అలాగే పట్టుబడిన వ్యక్తుల సమాచారం ఆధార్ నంబర్‌తో జతపరచడం జరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లో పట్టుబడిన వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా కూడా విధించవచ్చని తెలిపారు. 18 సంవత్సాలు నిండని పిల్లలకు మోటర్ సైకిళ్లు ఇవ్వకూడదని సూచించారు. మోటర్ సైకిళ్లను అధిక శబ్దాలు చేస్తూ, గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ సంచరించడం, వాహనాలతో ర్యాలీగా వెళ్ల డం లాంటివి చేయకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా దవాఖాన, వృద్ధా ఆశ్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల, కళాశాలలకు సంబంధించిన వసతిగృహాల వద్ద శబ్దాలు చేయకూడదని అన్నారు. రోడ్లపై డీజే సౌండ్ సిస్టం, బ్యాండ్ శబ్దం వంటివి వీధులలో గాని పెట్టకూడదని హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ రోహిణీప్రియదర్శిని ఆదేశాల అనుసారంగా ఈ నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొత్తకోట, అమరచింత ఎస్ఐలు రవికాంతరావు, సత్యనారాయణరెడ్డి

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు - ఎస్ఐ సత్యనారాయణరెడ్డి

అమరచింత : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ఆయన శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో సాయంత్రం 5గంటల నుంచి తమ సిబ్బందితో కలసి డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడతామన్నారు. ఈ హెచ్చరికను మండల ప్రజలు దృష్టిలో ఉంచుకని పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

నేడు ఉచిత నవోదయ మాదిరి పరీక్ష

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : స్థానిక లిటిల్ ఫ్లవర్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నేడు ఉచిత నవోదయ మాదిరి పరీక్ష నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నవోదయకు దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్క విద్యార్థి ఈ మాదిరి పరీక్షల్లో హాజరుకావొచ్చన్నారు. వివిధ సబ్జెక్టుల నిపుణులచే పరీక్ష నిర్వహించనున్నట్లు, నవోదయ పరీక్ష మెళకువలను ఇక్కడ చూపించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ సామర్థ్యాలను అంచనావేసుకునేందుకు ఈ పరీక్ష ఉపకరిస్తుందని నిర్వాహకులు అన్వర్‌బేగ్, అఖ్తర్‌బేగ్‌లు తెలిపారు.

అమరచింతలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



దర్గాలో చద్దర్ సమర్పిస్తున్న బీజేపీ నాయకులు

అమరచింత : మండల కేంద్రంలోని మహబూబ్ సుహానీ దర్గాలో శనివారం ఉర్సు ఉత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ముస్లింలు దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటలకు గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానం అనంతరం పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు మేర్వరాజు, అశోక్‌కుమార్, విజయ్‌యాదవ్, మేర్వఅనిల్, రాకేష్‌లు దర్గాలో చద్దర్ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు జిలాని, మహిమూద్, షరీఫ్, మౌలాలి, జహంగీర్, ఆరీఫ్ పాల్గొన్నారు.

మేడెపల్లి కాంగ్రెస్ ఎస్సీసెల్ కమిటీ ఏర్పాటు



నూతన కమిటీని ఎన్నుకున్న ఎస్సీ నాయకులు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : మండలంలోని మేడెపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు ప్రకాశ్, జడ్పీటీసీ బాలకిష్టన్న, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు సి. శ్రీనివాసులు నేతృత్వంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ గ్రామాధ్యక్షుడిగా బాలన్న, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, సహాయ కార్యదర్శిగా నాగన్న, కార్యవర్గ సభ్యులు చిన్న బాలన్న, నాగన్న, కొండన్న, నర్సింహులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కోశాధికారి చెన్నయ్య, బుచన్న, షరీఫ్ పాల్గొన్నారు.

ఎరుకల కులస్తులను సర్కారు ఆదుకోవాలి



కరపత్రాన్ని ప్రదర్శిస్తున్న ఎరుకల సంఘం ప్రతినిధులు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : రాష్ట్రంలోని ఏకలవ్య బిడ్డలు ఎరుకల కులస్తులను సర్కారు ఆదుకోవాలని తెలంగాణ జిల్లా ఎరుకుల సంఘం మానోపాడు పెద్ద ఎల్లయ్య పేర్కొన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన మండల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూ పంపిణీ చేయాలని, డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎరుకుల కులస్తులకు ఇచ్చే సబ్సిడీ రుణాలలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి శ్యామ్‌కుమార్, ప్రచార కార్యదర్శి బాలస్వామి, వెంకటయ్య, యువజన సంఘం అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి ఉషన్, నల్లగొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించాలి

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : అయోధ్యలో రామమందిరాన్ని నిర్మించాలంటూ పట్టణంలోని యువకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శ్రీధర్‌గౌడ్‌ను కలుసుకొని ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఏళ్లుగా జాప్యం జరుగుతున్న మందిర నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా కేంద్ర సర్కారు చొరవ తీసుకోవాలని కోరారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విజయ్, సిద్ధు, రాజు, చందు, మోగిళి, మహేష్, అనిల్, అశోక్ పాల్గొన్నారు.

బీసీ మహాగర్జనకు వెళ్లిన కొత్తకోట విద్యార్థులు

కొత్తకోట : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన బీసీ విద్యార్థి మహాగర్జనకు కొత్తకోట నుంచి బీసీ విద్యార్థి సంఘం నాయకులు శనివారం బయల్దేరారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచాల యుగంధర్‌గౌడ్ ఆధ్వర్యంలో దాదాపు 30 మంది కి పైగా బీసీ సంఘం విద్యార్థులు బయల్దేరి సభలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యుగంధర్‌గౌడ్ కొత్తకోట నుంచి వెళ్లిన బీసీ సంఘం విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పీఆర్‌టీయూ, తపస్ క్యాలెండర్ల ఆవిష్కరణ

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, ఎంఈవో సిద్దేశ్వర్, తపస్ జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, ఆర్గనైజర్ సెక్రటరీ మేర్వ శ్రీహరికృష్ణలు ముఖ్యఅతిథిలుగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అమరచింత, ఆత్మకూరు మండలాల అధ్యక్షులు కృష్ణయ్య, ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శులు రమేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, చంద్రశేఖర్, క్రాంతి, రాజ్‌నాయక్, కరుణాకర్, వెంకటయ్య, విక్టోరి, ఈశ్వర్‌లాల్, సుదర్శన్, నారాయణ, కృష్ణయ్య పాల్గొన్నారు.



కొత్తకోటలో టీపీయూఎస్ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కొత్తకోటలో..

కొత్తకోట : పట్టణ కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం వద్ద శనివారం పీఆర్‌టీయూటీఎస్, టీపీయూఎస్ 2018 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ గుంతమౌనిక, జడ్పీటీసీ పి.జె.బాబు, ఎంఈవో కృష్ణయ్య, సర్పంచ్ చెన్న కేశవరెడ్డి, ఉప సర్పంచ్ బోయేజ్, టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్‌గౌడ్‌లు పాల్గొని క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సూర చంద్రశేఖర్, సత్యనారాయణ, టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, టీపీయూఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పి. రాములు, రాములు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వామన్‌గౌడ్, సాకబాలనారాయణ, నాగన్న, పద్మ, వెంకటన్న గౌడ్, బాబా, ఉపాధ్యాయులు పాలెం సత్యనారాయణ, భక్తరాజు, సునీల్, వెంకటేష్, గోపాల్ పాల్గొన్నారు.

సీపీఎస్ ధర్మదీక్ష పోస్టర్ విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక జాతరమైదానం పాఠశాలలో ఆ సంఘం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మోహన్‌బాబు మాట్లాడారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 7న గజ్వేల్‌లో నిర్వహించే ఆయుత ధర్మదీక్ష పోస్టర్‌ను మండల విద్యాధికారి సిద్దేశ్వర్ విడుదల చేశారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ధర్మదీక్షకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరుకావాలని వారు కోరారు. కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు విజయ్, వెంకట్‌రెడ్డి, ఉమాశంకర్, సత్యం, శ్రీను, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

అమరచింతలో..

అమరచింత : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 7న గజ్వేల్ పట్టణంలో జరిగే ఆయుత ధర్మదీక్ష సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో సీపీఎస్ నాయకులు రమేష్, హెచ్ఎం నాగేంద్రమ్మల చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్‌బాబు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీహరి, కృష్ణ, రాఘవేంద్ర, కృష్ణయ్య, కిరణ్, బాల్, స్వామి పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేద్దాం

కొత్తకోట : బీఎస్పీని నియోజకవర్గంలో బలోపేతం చేద్దామని దేవరకద్ర నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని బీఎస్పీ సిద్ధాంతాలను అనుసరించి కొంతమంది యువకులు పార్టీలో చేరే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన సమాజ్‌పార్టీ సిద్ధాంతాలు నచ్చి రాజేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, హరిప్రసాద్, రాజుకుమార్, హరిప్రసాద్, ప్రకాష్ కొమ్ము పార్టీలో చేరడం జరిగిందన్నారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు నల్లబోతుల సురేష్ ఆధ్వర్యంలో బీఎస్పీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సాంస్కృతిక కార్యదర్శి శేషు తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

అందరికీ అందుబాటులో..
మెరుగైన వైద్యం

- రూ.5కోట్లతో 30 పడకల దవాఖాన నిర్మాణం
- భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం : మండల కేంద్రం లో నూతనంగా నిర్మిస్తున్న 30 పడకల దవాఖాన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నా రు. శనివారం సాయంత్రం 30 పడకల దవాఖానను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం పట్టణ ప్రజలకే కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందు కు రూ.5 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. రూ.5 కోట్ల నిధులతో మం డల కేంద్రంలో 30 పడకల దవాఖానను చేపట్టిందన్నారు. ఈ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ భవనం పూర్తైన వెంటనే ఇక్కడికి కావాల్సిన సిబ్బంది, పరికరాలను సమకూర్చి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. భవన నిర్మాణ పనులను ఎప్పుడు పూర్తి చేస్తారని కాంట్రాక్టర్ మురళీధర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణానికి ఇంకా ఏమైనా నిధులు అవసరముంటే వాటి ని ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణనాయక్, జడ్పీటీసీ రమేష్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాళ్ల కృష్ణయ్య, సర్పంచు సామ్యానాయక్, నాయకులు క్యామ వెంకట య్య, సత్యం, మదన్‌మోహన్, రా మాంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, రమే ష్, నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, సాయు లు, రవి, వెంకటేష్, ఆంజనేయులుగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు..
సీఎం కేసీఆర్

దివ్యాంగుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కొత్తకోట పునరావాస వికలాంగుల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

కొత్తకోట : వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శనివారం పట్టణలోని పునరావాస వికలాంగుల కేంద్రం ఆవరణంలో వికలాంగులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల సమాఖ్య అధ్యక్షురాలు ఉమా, కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ వికలాంగులను గత ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుని చిన్నచూపు చూశాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అందరి బాధలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇదివరకు వికలాంగుల వివాహానికి రూ.50వేలు ఇచ్చారని, ఇప్పుడు మళ్లీ రూ.50వేల నుంచి లక్షకు పెంచడం హర్షణీయమన్నారు. వికలాంగుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభుస్వామి, ఏపీఎం శ్రీనివాసులు, సీసీ దయానంద్‌రాజ్, బాలనాగమ్మ, సీఆర్పీలు కుర్మన్న, జనార్ధన్, బాలరత్నం ఉన్నారు.

ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేయాలి





జయన్నతిరుమలాపూర్‌లో సబ్సిడీ స్ప్రింక్లర్ల పంపిణీ అనంతరం రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

- కరెంట్ కష్టాలు తీరాయి
- వానాకాలం నుంచి రైతు ఖాతాలలో పెట్టుబడి డబ్బులు
- భూరికార్డుల ప్రక్షాళనతో సమస్యలు దూరం
- దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు స్ప్రింక్లర్ పైపులు
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట : రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని జయన్న తిరుమలాపూర్ గ్రామంలో రైతులకు సబ్సిడీపై మంజూరైన స్ప్రింక్లర్ పైపులను నిరంజన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలు ఎరిగిన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇవ్వడంతో కరెంటు కష్టాలు తీరాయన్నారు. రైతులు పెట్టు బడులకోసం చేయి చాచకుండా వచ్చే వానాకాలం నుంచి రైతుల ఖాతాలలో ఎకరాకు రెండు పంటల సాగుకు రూ.8వేలు వేయన్నుట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళనతో అనేక భూసమస్యలు తీరనున్నాయన్నారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు సబ్సిడీ స్ప్రింక్లర్ పైపులను అందుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో 75శాతం సబ్సిడీపై 50 యూనిట్లు రైతులకు అందజేసినట్లు తెలిపారు. గ్రామాలలో ఎంజీకేఎల్ఐ నీటితో చెరువులు, కుంటలు నిండాయని వాటికింద ఆయకట్టు రైతులు యాసంగి పంటలు సాగు చేసుకుంటున్నారన్నారు. దీనితో వ్యవసాయం పండుగలా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వం రైతులతో పాటు అనేక కుల వృత్తుల వారిని ఆదుకు నేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామానికి కాలువలు లేక ఎంజీకేఎల్ఐ నీరు అందలేదని కాలువల పనులు పూర్తి చేసి వచ్చే వానాకాలంనాటికి పూర్తి స్థాయిలో రైతులకు సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లెపల్లి జానకిరాంరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ తిరుపతి యాదవ్, మండల నాయకులు దొడ్లరాములు, శ్రావణ్‌కుమార్, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు కావలి గోపాల్, రాములు, జె.రాములు, చెన్నయ్య, బాలయ్య, కృష్ణయ్య, చంద్రయ్య, వెంకటయ్య, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త మెనూ అమలు చేయాలి : డీఈవో



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సుశీందర్‌రావు

వనపర్తి విద్యావిభాగం : నూతన సంవత్సరంలో కేజీబీవీలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త మెనూను అమలు చేయాలని జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు అన్నారు. శనివారం భవిత కేంద్రంలో జిల్లాలోని 15 కేజీబీవీల ఎస్‌వోలకు నూతన మెనూపై మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రితో పాటు జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తారని చెప్పారు. నెలలో 1,3,5 ఆదివారాలలో చికెన్ కర్రీ, 2, 4 వారాలలో మటన్ కర్రీ, ఆయిల్‌రైస్ ఏర్పాటు చేయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రతి రోజు ప్రతి విద్యార్థికి రూ.33.33లు కేటాయించిందని అందులో చికెన్‌కు 100 గ్రాములు, 40 గ్రాముల మటన్ అందిచాల్సి ఉంటుందని అన్నారు. రోజువారీగా బియ్యం, పప్పు, నూనె ఇతర సామాగ్రిని వాడకాన్ని పాఠశాల ఆవరణలో పట్టిక వేయాలని అన్నారు. 2గ్రాముల నెయ్యితో పాటు మొదటివారం గులాబ్‌జాం, రెండో ఆదివారం సేమియా స్వీట్, మూడో ఆదివారం రవ్వ పాయసం, నాల్గో వారం ఫ్రూట్స్‌తో పాటు ప్రతి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో పండ్లు సరఫరా చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పీఎంవో అధికారులు గణేష్, చంద్రశేఖర్, జీసీడీవో వసంతలక్ష్మి, కేజీబీవీల ఎస్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

45. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు ఏ తేదీన జరిగాయి?
1) నవంబర్ 8 2) నవంబర్ 9
3) నవంబర్ 10 4) నవంబర్ 7

46. ఐక్యరాజ్యసమితి రూపొందించిన స్వచ్ఛ నగర జాబితాలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన రాష్ట్రం?
1) కేరళ 2) తమిళనాడు
3) ఒడిశా 4) తెలంగాణ

47. భారత అంతరిక్ష విభాగం ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?
1) 1969 2) 1972 3) 1975 4) 1979

48. పీఎస్‌ఎల్వీలోని ఏదశను 'వికాస్' అని అంటారు?
1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

49. మొదటి రీయూజబుల్ లాంచ్ వెహికిల్ (ఆర్ఎల్వీ-టీడీ)ను ఇస్రో ఎప్పుడు ప్రయోగించింది?
1) 2016, మే 2) 2016, జూన్
3) 2016, జూలై 4) 2016, ఆగస్టు

50. భారత్ తొలిసారిగా రాకెట్‌ను ఎప్పుడు ప్రయోగించింది?
1) 1963, నవంబర్ 21 2) 1975, ఏప్రిల్ 1
3) 1969, ఆగస్టు 15 4) 1975, ఏప్రిల్ 19

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

2018 కామన్వెల్త్ క్రీడల్లో క్రీడాంశాలు ఎన్ని?

కరెంట్ అఫైర్స్ & జీకే

1. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ (మణిపూర్‌లో) ఎప్పటి నుంచి ఎప్పటి వరకు నిర్వహించనున్నారు. ?
1) జనవరి 3 నుంచి 5 వరకు
2) జనవరి 3 నుంచి 7 వరకు
3) మార్చి 5 నుంచి 7 వరకు
4) మార్చి 18 నుంచి 22 వరకు

2. జనవరిలో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సు ఎన్నోది?
1) 48 2) 47 3) 46 4) 45

3. ఫిబ్రవరి 14 నుంచి 17 వరకు అంతర్జాతీయ ఖనిజ సదస్సును ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) బెంగళూరు 2) మైసూరు
3) హైదరాబాద్ 4) ముంబై

4. జనవరి 24 నుంచి 26 వరకు అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ఏ నగరంలో నిర్వహించనున్నారు?
1) ముంబై 2) విశాఖపట్నం
3) చెన్నై 4) హైదరాబాద్

5. కింది వాటిలో ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు హైదరాబాద్‌లో ఏ సమావేశాలు జరుగనున్నాయి?
1) పర్యావరణం 2) ఏషియన్
3) జీవవైవిధ్యం 4) ఐటీ కాంగ్రెస్

6. ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఐటీ కాంగ్రెస్ సదస్సు ఎక్కడ నిర్వహించనున్నారు?
1) హెచ్ఐసీసీ 2) ఎల్‌బీస్టేడియం 3) హైటెక్‌సిటీ
4) మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రం

7. రాష్ట్రంలో కొత్తగా ఎన్ని లెదర్ పార్క్‌లను ఏర్పాటు చేయనున్నారు?
1) 6 2) 7 3)8 4) 9



8. కామన్వెల్త్ క్రీడలు -2018 ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరుగనున్నాయి. ఇందులో ఎన్ని క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.
1) 20 2) 14 3) 15 4) 18

9. 2017, డిసెంబర్ 28 నాటికి భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పడి ఎన్నేండ్లు పూర్తయ్యాయి?
1) 122 2) 133 3) 134 4) 135

10. ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌గా విశ్వనాథన్ ఆనంద్ నిలిచాడు. ఈ టోర్నీని ఏ దేశంలో నిర్వహించారు?
1) ఇరాన్ 2) రష్యా 3) ఇంగ్లండ్ 4) సౌదీ అరేబియా

11. అత్యంత ప్రభావితమైన అమెరికా అధ్యక్షుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) బరాక్ ఒబామా 2) డొనాల్డ్ ట్రంప్
3) జార్జి బుష్ 4) బిల్‌క్లింటన్

12. 2017లో అత్యధికంగా డెంగీ కేసులు నమోదైన రాష్ట్రం?
1) తమిళనాడు 2) తెలంగాణ



3) మధ్యప్రదేశ్ 4) కర్ణాటక

13. డిసెంబర్ 26న రెండోసారి గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్‌రూపాని ఏ దేశంలో జన్మించారు?
1) మయన్మార్ 2) పాకిస్థాన్
3) బంగ్లాదేశ్ 4) జపాన్

14. వింటర్ ఒలింపిక్స్‌లో 85 రోబో వాలంటీర్లను ఉపయోగించనున్న దేశం?
1) జర్మనీ 2) చైనా 3) దక్షిణ కొరియా 4) జపాన్

15. 2017కు గాను గోల్డెన్ పికాక్ అవార్డు కింది ఏ అంతర్జాతీయ విమానాశ్రయానికి లభించింది
1) రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
2) ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
3) ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయం
4) నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం

16. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ రోజున ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 25 2) డిసెంబర్ 26
3) డిసెంబర్ 27 4) డిసెంబర్ 28

17. 2017కు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్న సంగీత దర్శకులతో ఫోర్బ్స్ రూపొందించిన జాబితాలో అగ్రస్థానంలో ఉన్నవారు?
1) జస్టిన్ బీబర్ 2) బియాన్స్
3) డ్రేక్ 4) డిడ్డీ

18. 2017, డిసెంబర్ 25న బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా ఏ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు?
1) రాయ్‌బరేలి 2) బెనారస్
3) కోల్‌కతా 4) మైసూర్

19. 2018, జనవరి 1న ప్రభుత్వ దవాఖానలో జన్మించిన తొలి బిడ్డకు డిగ్రీ వరకు ఉచిత విద్యను అందించే 'అదృష్ట సరస్వతి' కార్యక్రమం ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్నది?
1) తెలంగాణ 2) మధ్యప్రదేశ్
3) హిమాచల్‌ప్రదేశ్ 4) కర్ణాటక

20. జాతీయ పారా స్పోర్ట్స్ ఫౌండేషన్ (పీఎస్ఎఫ్) అధ్యక్షుడిగా నియమితులైనవారు?
1) మురళీకాంత్ పటేకర్ 2) ప్రదీప్ రాజ్
3) సీకే కౌశల్ 4) డీ సర్వేష్‌కుమార్ తివారీ

21. డిసెంబర్ 27న హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా జైరాం ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రాష్ట్రంలో బీజేపీ గెలిచిన ఎమ్మెల్యే స్థానాల సంఖ్య?
1) 45 2) 46 3) 47 4) 44

22. మేఘాలయా రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల సంఖ్య?
1) 34 2) 40 3) 67 4) 60

23. దేశంలో తొలిసారి ఏ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 'నోటా'ను ప్రవేశపెట్టారు?
1) మధ్యప్రదేశ్ 2) సిక్కిం
3) ఛత్తీస్‌గఢ్ 4) తమిళనాడు

24. రాష్ట్ర ప్రభుత్వం 'జైపూర్ పవర్ ప్లాంట్'ను ఏ జిల్లాలో నిర్మించనున్నది?
1) ఆదిలాబాద్ 2) నిజామాబాద్
3) కరీంనగర్ 4) సిద్దిపేట

25. 2018, జనవరి 1 నుంచి గురుకుల పాఠశాలల్లో 15 వస్తువులను పంపిణీ చేయనున్నారు. ఈ వస్తువుల కోసం ఎంత వెచ్చించనున్నారు?
1) 250 2) 260 3) 270 4) 290

26. కింది వారిలో 'హిట్ రిఫ్రెష్' పుస్తకంతో సంబంధం ఉన్న వ్యక్తి?
1) బిల్‌గేట్స్ 2) టిమ్ కుక్
3) సత్యనాదేళ్ల 4) అనిల్ అంబాని

27. సూర్యుడి పై వాతావరణ అధ్యయనం కోసం ఆదిత్య-1 ఉపగ్రహాన్ని ఏ దేశం ప్రయోగించనున్నది?
1) జపాన్ 2) దక్షిణకొరియా
3) భారత్ 4) జర్మనీ

28. ఏ రాకెట్ సహాయంతో ఇస్రో ఒకేసారి 103 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) పీఎస్‌ఎల్వీ సీ-37 2) పీఎస్‌ఎల్వీ సీ-38
3) పీఎస్‌ఎల్వీ సీ-39 4) పీఎస్‌ఎల్వీ సీ-39

29. జింబాబ్వే అధ్యక్షుడిగా రాబర్ట్ ముగాబే ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 36 2) 37 3) 38 4) 39

30. భారత్ ఇప్పటి వరకు ఎన్ని విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
1) 208 2) 209 3) 207 4) 206

31. ప్రపంచ పారా స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణపతకం సాధించిన భారత్‌కు చెందిన తొలి ప్లేయర్?
1) సౌరభ్ సంగ్వేకర్ 2) కాంచనమాల పాండే
3) సందీప్ సెజ్వాల్ 4) శ్రీహరి నటరాజ్

32. 2017, నవంబర్ 8 నుంచి 14 వరకు ఎన్నో అంతర్జాతీయ బాలల చలచిత్రోత్సవాలు హైదరాబాద్‌లో జరిగాయి?
1) 20 2) 19 3) 18 4) 21

33. 2017, నవంబర్ 20 నుంచి 28 వరకు ఎన్నో అంతర్జాతీయ చలనచిత్ర వేడుకలు గోవా రాజధాని పనాజీలో నిర్వహించారు?
1) 47 2) 48 3) 49 4) 46

34. కింది వాటిలో 2017లో ప్రియాంక చోప్రా అందుకున్న అవార్డు?
1) మదర్ థెరిస్సా 2) ఎంఎస్ స్వామినాథన్
3) దీన్ దయాళ్ యోజన అవార్డు
4) యునిసెఫ్ అవార్డు

35. కింది వాటిలో చెన్నై నగరంతో సంబంధం ఉన్న అంశం ?
1) ఎముకల బ్యాంకు ప్రధాన కార్యాలయం
2) మూత్ర బ్యాంకు ప్రధాన కార్యాలయం
3) చర్మ బ్యాంకు ప్రధాన కార్యాలయం 4) పైవన్నీ

36. దేశంలో తొలి సిమెంట్ కర్మాగారాన్ని 1905లో ఏ నగరంలో నిర్మించారు?
1) మైసూరు 2) ముంబై 3) చెన్నై 4) రాంచీ

37. కింది వాటిలో సరికాని దానిని గుర్తించండి?
1) హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్- ఆచార్య దేవ్‌వ్రత్
2) మణిపూర్ గవర్నర్- నజ్మాహెప్తుల్లా
3) తమిళనాడు- బన్వర్‌లాల్ పురోహిత్
4) జమ్ముకశ్మీర్- ఓం ప్రకాశ్ కోహ్లీ



వేములైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



38. ఇప్పటి వరకు ఎంత మంది మహిళలు ముఖ్యమంత్రులుగా పని చేశారు?
1) 14 2) 15 3) 16 4) 17

39. కింది ఏ రాష్ట్రంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రిగా మహిళ పనిచేయలేదు?
1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
3) బీహార్ 4) తమిళనాడు

40. 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం కేసులో ఎంపీ కనిమొళి, కేంద్ర మాజీ మంత్రి ఏ రాజాను నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు?
1) పాటియాల 2) మద్రాస్
3) ఢిల్లీ 4) పాట్నా

41. కింది వాటిలో ఆదర్శ సొసైటీ కుంభకోణం ఏ రాష్ట్రానికి సంబంధించినది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

42. తమిళనాడు రాష్ట్రం ఆర్కేనగర్ ఉపఎన్నికల్లో దినకరణ్ ఏ గుర్తుపై విజయం సాధించాడు?
1) ఈల 2) టోపీ 3) ఫ్యాన్ 4) సైకిల్

43. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సోనియాగాంధీ ఎన్నేండ్లపాటు పనిచేశారు?
1) 18 2) 19 3) 20 4) 21

44. ఏ రోజున భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు స్వీకరించారు
1) డిసెంబర్ 19 2) డిసెంబర్ 20
3) డిసెంబర్ 16 4) డిసెంబర్ 21

సమాధానాలు

1-4	2-1	3-3	4-2	5-2	6-1
7-1	8-4	9-3	10-4	11-1	12-1
13-1	14-3	15-2	16-4	17-4	18-1
19-4	20-4	21-4	22-4	23-3	24-1
25-4	26-3	27-3	28-1	29-2	30-2
31-2	32-1	33-2	34-1	35-4	36-3
37-4	38-3	39-1	40-1	41-1	42-2
43-2	44-3	45-1	46-1	47-2	48-2
49-1	50-1.				

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా..

వనపర్తి : నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఎక్కువ సమయం గడిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఎక్కువ సహకారం అందించేందుకు కృషి చేశారు. వాటిలో సీఎం సహాయనిధి నుంచి అత్యధికంగా ఆర్థిక సహాయం అందించారు. నియోజకవర్గంలోని గ్రామాల చెరువులకు సాగునీరందించేందుకు ఎన్నో నిద్రలేని రాత్రులను గడిపి సాగునీటిని సాధించి పెట్టారు. ఖిల్లా ఘణపురం కర్ణెతండాలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో డబుల్ బెడ్రూం ఇండ్లకు శంకుస్థాపన, వనపర్తిలో జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ద్వారా తొలి ఫిషరీస్ సైన్స్ కళాశాలను పెబ్బేరులో ప్రారంభించారు. పెబ్బేరులో ట్రాన్స్‌పోర్టు నూతన కార్యాలయ భవనం మంత్రులు మహేందర్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావుల ద్వారా ప్రారంభోత్సవం చేయించారు. అలాగే పెబ్బేరులో బాలికల పాలిటెక్నిక్ నూతన కళాశాల భవనాన్ని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి జూపల్లి , నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. పల్లెబస కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని దాదాపు 50 గ్రామాలకు పైగా ప్రజల మధ్య గడిపి వారి సమస్యలను గుర్తించి అభివృద్ధి పనుల మంజూరు చేశారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి నియోజకవర్గంలో తనకు ప్రభుత్వం కేటాయించిన నిధుల ద్వారా అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేస్తూ కొనసాగారు.

బలమైన శక్తిగా టీఆర్ఎస్

నాగర్‌కర్నూల్ : నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇటీవల జల విజయయాత్ర చేపట్టి ప్రత్యేకంగా నిలిచారు. ఈ యాత్ర ప్రారంభోత్సవానికి మంత్రి హరీశ్ రావు రాగా, ముగింపు సమావేశానికి మంత్రి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. తిమ్మాజిపేట మండలం గుమ్మంకొండలో మసీదు ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం మహమూద్ అలి హాజరయ్యారు. 3వ విడత హరితహారంను నాగర్ కర్నూల్‌లో మంత్రి జూపల్లి ప్రారంభించారు. నియోజకవర్గంలో టీఆర్ఎస్ గతంలో కంటే బలమైన శక్తిగా ఎదిగింది. ఇదే నియోజవర్గానికి చెందిన కూచికుళ్ల దామోదర్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతూ కుమారుడి రాజకీయ అరంగేట్రం చేశారు. బీజేపీలో నాగం జనార్దన్‌రెడ్డి ఎ లాంటి కార్యక్రమాలు లేకుండానే 2017ను ముగించారు.

సాగునీటి కోసం ఎమ్మెల్యే కృషి

అచ్చంపేట: ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నియోజకవర్గ అభివృద్ధి కోసం చురుకైన పాత్ర పోషించారు. ఏడాది పొడవునా టీఆర్ఎస్‌లో చేరికలు కొనసాగాయి. సాగునీటి కోసం ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేశారు. కేఎల్ఐ ద్వారా నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలంతో పాటు ఇతర ప్రాంతాలకు సాగునీటిని తీసుకెళ్లే ప్రయత్నం చేసి చెరువులను నింపారు. రాష్ట్ర హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి ద్వారా అచ్చంపేట, సిద్దాపూర్, ఈగలపెంటల్లో నూతన పోలీస్ స్టేషన్ భవనాలను ప్రారంభిం చారు. అటవీశాఖ పరిధిలోని నల్లమల వ్యూ పాయింట్‌కు పర్యాటకులు వెళ్లేందుకు రెండు ప్రత్యేక వాహనాలను అటవీ శాఖ మంత్రి జోగు రామన్న ప్రారంభించారు. హరితహారం కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పోతుగంటి రాములును పార్టీ నియమించింది.

ఎంజీకేఎల్ఐ ద్వారా నిండిన 40 చెరువులు

కల్వకుర్తి : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివద్ధి కోసం పలు చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా కల్వకుర్తికి ఎంజీకేఎల్ఐ సాగునీటిని అందించడంలో మంత్రి హరీశ్ రావు ప్రోత్సాహంతో కసిరెడ్డి తీవ్రంగా ప్రయత్నించి సక్సెస్ అయ్యారు. దీనికోసం మంత్రి హరీశ్ రావు దుందుభినదిలో అక్విడెక్ట్ నిర్మాణం పూర్తి చేయించి, కల్వకుర్తికి సాగునీరందిస్తామని చెప్పి చెరువులను నింపడంలో కీలకపాత్ర పోషించారు. కల్వకుర్తి పరిధిలోని దాదాపు 40 చెరువులను ఈ ఏడాదిలో ఎంజీకేఎల్ఐ ద్వారా నింపారు. ఎంజీకేఎల్ఐ సాగునీటిని కల్వకుర్తికి అందించేందుకు మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డిలు 6 దఫాలుగా పర్యటనలు చేశారు. ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు హరితహారంలో ఈత మొక్కలు నాటారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ గొల్ల, కురుమ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి పోచారం ఊర్కొండ మండలం రేవల్లిలో రెండు దఫాలు పర్యటించారు. మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డిలు హరితహారంలో మొక్కలు నాటారు. కల్వకుర్తిలోని నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనాన్ని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. హోంమంత్రి నాయిని పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి జరుగుతున్న అభివృద్ధి పనులకంటే, విమర్శలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వచ్చారు.

చెక్కుల పంపిణీకే పరిమితం

గద్వాల : ఎమ్మెల్యే డీకే అరుణ నియోజకవర్గంలో పరిమిత కార్యక్రమాల్లోనే పాల్గొన్నారు. కేవలం కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లకు చెందిన చెక్‌ల పంపిణీ వంటివాటిలో పాల్గొన్నారు. స్థానిక కార్యక్రమాలకంటే.. హైదరాబాద్‌లోని పార్టీ కార్యక్రమాలకే ఎమ్మెల్యే ప్రాధాన్యతనిచ్చారు. జిల్లా దవాఖానలో డయాలసీస్ కేంద్రం, ఐసీయూలను, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. పలు దఫాలుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి అధికారుల సమీక్షలు నిర్వహించారు. ధరూర్‌లో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, బీచుపల్లి గురుకులంలో అదనపు తరగతి గదుల సముదాయంను ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణమోహన్‌రెడ్డి నియామకం అయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్ వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

ప్రొటోకాల్ వాదనలకే పరిమితమయ్యారు

అలంపూర్ : ఎమ్మెల్యే సంపత్‌కుమార్ నియోజవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదంటూ సమావేశాల్లోనే బహిరంగంగా వాదనలకు దిగడం..అనంతరం కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. జోగుళాంబ ఆలయ అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి పలుదఫాలుగా సమీక్షలు నిర్వహించారు. అలంపూర్ మండలం బుక్కాపురంలో బీటీ రోడ్డు పనులకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లు శంకుస్థాపనలు చేశారు. దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జోగులాంబ ఆలయంలో జరిగిన చండీయాగంలో పాల్గొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ జోగుళాంబ దర్శనం చేసుకున్నారు.ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి కృషితో అలంపూర్‌కు వేదపాఠశాల మంజూరు, కల్యాణ మండపానికి రూ.5 కోట్లు మంజూరయ్యాయి.





టీఆర్ఎస్.. ప్రభంజనం

2017 యాది
పొలిటికల్ రౌండప్

- బలమైన శక్తిగా టీఆర్ఎస్ పార్టీ..
- విస్తృతంగా పార్టీలో చేరికలు..
- వరంగల్ సభతో నూతనోత్సాహం..
- ఉనికి కోల్పోయిన టీడీపీ..
- పార్టీ పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ..
- ప్రజాగర్జనల పేరుతో సభలు..
- పార్టీ మారిన రేవంత్..
- సందిగ్ధంలో నాగం..
- పాదయాత్రతో సరిపెట్టిన సీపీఎం..
- బస్సుయాత్రతో సర్దుకున్న సీపీఐ..
- నామమాత్రపు కార్యక్రమాలతో బీజేపీ..
- నిరంతరం ప్రజలతో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..
- అభివృద్ధి పనులతో మంత్రుల పర్యటనలు..

వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి:

ఉమ్మడి పాలమూరులో టీఆర్ఎస్ బలమైన శక్తిగా ఎదిగింది. ప్రస్తుతం 9 మంది ఎమ్మెల్యేలతో టీఆర్ఎస్ ప్రజల్లోకి దూసుకపోతున్నది. వారికి తోడుగా మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో నిరంతరం ప్రజల మధ్యనే గడుపుతున్నారు. వారితో పాటు హైదరాబాద్ నుంచి వచ్చే ఇతర శాఖల మంత్రులు సహితం పాలమూరులో అభివృద్ధి పనుల కోసం పరుగెత్తుకుంటూ వచ్చారు. ప్రధానంగా డిప్యూటీ ఉప ముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు, హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు, వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, అటవీ శాఖ మంత్రి జోగు రామన్నలు జిల్లాలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఎమ్మెల్యేల నుంచి మం త్రుల వరకు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యేలు ఆల వెం కటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మర్రి జనార్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, చిట్టెం రాంమోహన్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అంజయ్యయాదవ్‌లు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తూ ముందుకు సాగారు. ఒకవైపు ప్రజా సమస్యలు.. మరోవైపు పార్టీ అభివృద్ధి అన్నట్లుగా వారి పర్యటనలు కొనసాగాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదటి, రెండవ సంవత్సరంలో ఇతర పార్టీల్లోని ముఖ్యమైన నాయకులు, పదవులున్న ప్రజా ప్రతినిధులంతా టీఆర్ఎస్‌లో చేరితే, మూడో ఏట ద్వితీయ స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలంతా టీఆర్ఎస్‌లో చేరి బలమైన శక్తిగా పార్టీని నిలబెట్టుకున్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ రాజీపడకుండా మంత్రులు పరుగులు పెట్టించారు.

రేవంత్ కాంగ్రెస్‌లో చేరిక..

టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లాలో తలపండిన నాయకులున్న కాంగ్రెస్‌లో రేవంత్‌రెడ్డి చేరిక అంతగా ప్రభావం చూపలేదు. ఊహించింది ఒకటి.. జరిగింది మరొకటి అన్నట్లుగా రేవంత్ చేరికతో కాంగ్రెస్ పార్టీ పరిరక్షణ చర్యలకు శ్రీకారం చుట్టింది. రేవంత్ చేరికకు ముందు ఢిల్లీ వెళ్లి ఆయన ప్రత్యేకంగా తయారు చేసుకున్న లిస్టును పార్టీ అధినేత రాహుల్ గాంధీకి అందివ్వడం.. వారిలో అందరు పార్టీలో చేరకపోవడంతో ఇతర ఆలోచనలకు దారితీసింది. ఆ లిస్టులో ఉన్న నాయకులకు వచ్చే ఎన్నికల్లో టికె ట్లు ఇవ్వాలన్న డిమాండ్‌తోనే ఇచ్చారని చర్చ జరిగింది. అయి తే,కాంగ్రెస్‌లో అంతర్గతంగా అసెంబ్లీ టికెట్ల గోల మొదలైంది. ఇటీవల అచ్చంపేట, జడ్చర్లల్లో ప్రజాగర్జన పేరిట సభలను నిర్వహించగా, రేవంత్ నోటి దురుసు ప్రదర్శనకే సభలు నిలిచాయి.

వనపర్తి, గద్వాల, కల్వకుర్తి, అలంపూర్‌ల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా చిన్నారెడ్డి, డీకే అరుణ, వంశీ చంద్ రెడ్డి, సంపత్ కుమార్‌లు ప్రాతినిధ్యం వహిస్తుండగా, గతంలో మంత్రిగా ఉన్నప్పుడు డీకే అరుణ జిల్లా కాంగ్రెస్‌ను ఒంటిచేత్తో నడిపించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి చేరికతో జిల్లా కాంగ్రెస్ పార్టీని ఎలా ముందుకు నడిపిస్తారోనని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. ఎమ్మెల్యేలుగా ఉన్న స్థానాల్లో మాత్రం కొంతమేర తమ ఉనికిని చాటుకోగా,మిగిలిన ప్రాంతాల్లో మాత్రం కాంగ్రెస్ 2017లో చెప్పుకోదగ్గ కార్యక్రమాలేవీ లేకుండానే ముగించింది.

ఉనికేలేని టీడీపీ..

ఉమ్మడి పాలమూరులో టీడీపీ ఉనికి లేకుండా పోయింది. టీడీపీకి కొడంగల్ ఎమ్మెల్యే ఉన్నా.. ఏనాడు పార్టీ కార్యక్రమాలను నిర్వహించిన చరిత్రలేదు. ఇక ఆయన కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఇక టీడీపీ ఉనికి ప్రశ్నార్థకంలో పడింది. టీడీపీలో ఉన్న ముఖ్యులంతా ఇప్పటికే టీఆర్ఎస్‌లో చేరగా, ఇక అక్కడక్కడ మిగిలిన వారు తమ సొంత పనులకే పరిమితమయ్యారు. తెలంగాణ అభివృద్ధి వ్యతిరేక పార్టీగా ప్రజల్లో ముద్రవేసుకున్న టీడీపీకి తెలంగాణలో ఆదరణ కష్టమన్న బావనతో ఆపార్టీకి చెందిన గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కూడా టీఆర్ఎస్‌లో చేరి సొంత రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని నిశ్చయించుకున్నారు. వనపర్తిలో రావుల చంద్రశేఖర్ రెడ్డి, మక్తల్, దేవరకద్రల్లో కొత్తకోట దయాకర్ రెడ్డి, సీతాదయాకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బక్కని నరసింహులు మాత్రమే టీడీపీ తెరపై కనిపించే నాయకులు. జిల్లాలో కార్యక్రమాలు చేసింది లేదు.. పార్టీని పైకి తెచ్చేది లేదన్నట్లుగా 2017లో మరింత ఉనికిని కోల్పోయినట్లుగా టీడీపీ ప్రస్తానం నిలిచింది.

పాదయాత్రతో సీపీఎం..

తెలంగాణ సమగ్రాభివృద్ధి-సామాజిక న్యాయం పేరుతో రాష్ట్రంలో 4200 కిలోమీటర్లు.. 5 నెలల లక్ష్యంతో సీపీఎం రాష్ట్ర కమిటీ పాదయాత్రను చేపట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులోను పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో సీపీఎం 12 రోజుల పాటు పాదయాత్రను నిర్వహించింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసమంటూ చేపట్టిన ఈ పాదయాత్ర ఇలా వచ్చి అలా వెళ్లిపోయింది. ఎప్పటిలాగే ప్రాం గణం దాటాకా.. నీవెవరో.. నేనెవరో అన్నట్లుగా కార్యక్రమాలు సాగాయి. దీంతో పాటు ఆయా ప్రాంతాల్లోని స్థానిక సమస్యలతో సీపీఎం వివిధ కార్యక్రమాలను చేపట్టింది. అంగన్‌వాడీ, ఆశ వర్కర్ల సమస్యలంటూ వివిధ కార్యక్రమాలతో సీపీఎం 2017ను కొనసాగించింది.

బస్సు యాత్రతో సీపీఐ..

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సుయాత్ర సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వారి యాత్ర అక్టోబర్ నెలలో ఉమ్మడి పాలమూరులో 6రోజుల పాటు కొనసాగింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసమంటూ చేపట్టిన బస్సుయాత్రతో సీపీఐ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసింది. అంతకు మించి పెద్దగా చెప్పుకోదగ్గ కార్యక్రమాలు ఏమీ నిర్వహించలేదు. కొన్ని ప్రాంతాల్లో స్థానిక సమస్యలపై ఒకటి, రెండు కార్యక్రమాలు మినహాయిస్తే చెప్పుకునేవి లేవు.

బీజేపీ అంతంతే..

కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ సహితం ఉమ్మడి పాలమూరులో చెప్పుకోదగ్గ కార్యక్రమాలు చేపట్టలేకపోయింది. పార్టీ కార్యక్రమాలు.. ప్ర జా సమస్యల కార్యక్రమాలు సహితం ఉనికిలేకుండా పోయాయి. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సబ్‌కా సాథ్.. సబ్‌కావికాశ్ కార్యక్రమంలో కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి పీపీ చౌదరి పాల్గొన్న సభ మినహాయిస్తే.. చెప్పుకునేందుకు మరొకటి లేదు. నూతన జిల్లా కార్యవర్గాలు ఏర్పడిన సందర్భంలో కొన్ని కార్యక్రమాలతో కనిపించడం తప్పా.. చెప్పుకోదగ్గ కార్యక్రమాలు నిర్వహించలేదు. దీంతో 2017ను అత్యంత సాదాసీదాగానే బీజేపీ ముగించింది.

నాగం పరిస్థితి గందరగోళం..

బీజేపీలో కొనసాగుతున్న నాగం జనార్దన్‌రెడ్డి ప్రస్తుతం గందరగోళంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది.ఉన్న పార్టీలో చురుకుగా కనిపించక పోవడం.. మరోపార్టీలోకి వెళతారని బలంగా ప్రచారం కావడంతో నాగంకు ఎటూపాలుపోని పరిస్థితి ఎదురైంది. బీజేపీలో చేరిన నాగం ముందు నుంచి ఆ పార్టీలోని సీనియర్ జిల్లా నాయకులతో సన్నిహితంగా ఉండటం లేదని చర్చ కొనసాగుతున్నది. పై స్థాయిలో ఒకరిద్దరి నాయకుల పేర్లతో చెలామణి అయినా స్థానికంగా అనుకున్నంత బీజేపీలో నాగంకు కలసి రావడం లేదు. దీంతో 2017 యావత్తు నాగంకు సందిగ్ధంతోనే ముగిసింది.





అభివృద్ధి పథంలో దేవరకద్ర..

దేవరకద్ర నియోజవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని గ్రామాలకు సాగునీటిని అందించడంలో ఎమ్మెల్యే తనదైన పాత్ర పోషించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే ఎమ్మెల్యే అన్నట్లుగా వరుసగా నెల రోజులపాటు నియోజకవర్గంలో పర్యటనలు చేశారు. సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా అత్యధిక మందికి ఆర్థిక సహాయం అందించారు. సాగునీటి వసతిలేని అడ్డాకుల, మూసాపేట మండలాలకు ఖిల్లాఘణపూర్ బ్రాంచికెనాల్ ద్వారా పదివేల ఎకరాలకు సాగునీరందించే ప్రయత్నం చేశారు. హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి,ఎంపీ జితేందర్ రెడ్డిలు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవరకద్రలో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ గొర్రెల పంపిణీ, మంత్రి హరీశ్‌రావు ద్వారా ప్రాజెక్టులపై సమావేశం జరిగింది. నిజాలాపూర్‌లో డబుల్‌బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవాన్ని మంత్రి లక్ష్మారెడ్డితో చేయించారు. అప్పరాల-తిప్పడంపల్లి గ్రామాల మధ్య ఊకచెట్టు వాగుపై ఐదున్నర కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. కొత్తకోటలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు.

అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న పాలమూరు..

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ నిత్యం జనం నాలుకలో ఉండే నాయకుడిగా గుర్తింపుతెచ్చుకున్నారు. జిల్లా కేంద్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇతర పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరికలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి. మున్సిపల్ చైర్మన్ రాధా అమర్(కాంగ్రెస్), టీడీపీ ఫ్లోర్ లీడర్ కృష్ణమోహన్‌లతోపాటు పలువురు కౌన్సిలర్లు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి కేటీఆర్ ద్వారా నూతన కలెక్టరేట్ నిర్మాణం, బైపాస్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజలు చేయించారు. మహబూబ్‌నగర్‌లో డబుల్‌బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సవం మంత్రి కేటీఆర్ ద్వారా చేయించారు. మంత్రులు మహేందర్ రెడ్డి ద్వారా నూతన బస్సులు ప్రారంభోత్సవం, తలసాని శ్రీనివాస యాదవ్ ద్వారా గొర్రెల పంపిణీలను ఎమ్మెల్యే చేయించారు. మయూరి నర్సరీ అభివృద్ధిలో పార్క్‌ను ఏర్పాటు చేసి మంత్రి కేటీఆర్, హరీశ్‌రావులను సందర్శనకు రప్పించారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ద్వారా పాలమూరు యూనివర్శిటీ, ఎంవీఎస్ కళాశాలల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మినీ ట్యాంక్‌బండ్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఇండస్ట్రీయల్ పార్క్ కోసం గట్టి ప్రయత్నం చేసి ఓ రూపానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ తీసుకువచ్చారు.

ప్రజలకు అందుబాటులో మంత్రి..

వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న లక్ష్మారెడ్డి నిత్యం ఎమ్మెల్యే కంటే ఎక్కువగా జడ్చర్ల, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేయిస్తున్నారు. నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని కాంగ్రెస్, టీడీపీల నుంచి టీఆర్ఎస్‌లోకి భారీ స్థాయిలో వలసలు కొనసాగుతున్నాయి. బాదేపల్లి పట్టణంలోని ఎర్రగట్టు వద్ద మంత్రి కేటీఆర్ మిషన్ భగీరథ పనులను ప్రారంభించారు. మంత్రులు హరీశ్ రావు, జూపల్లి, లక్ష్మారెడ్డిలు మిడ్జిల్ మండలం చిల్వేరు సమీపంలో దుందుభినదిపై నిర్మాణం జరుగుతున్న అక్విడెక్ట్ పనుల దగ్గర రాత్రి బస చేసి పనుల వేగానికి ప్రయత్నించారు. జడ్చర్ల పట్టణంలో జరిగిన మైనార్టీల అభివృద్ధి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహామూద్ అలీ, మంత్రి లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. హరితహారంలో డీటీసీలో మంత్రులు జోగురామన్న, లక్ష్మారెడ్డిలు మొక్కలు నాటారు.

భీమాతో మక్తల్‌కు కృష్ణమ్మ..

మక్తల్ : ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. భీమా-1 ద్వారా నియోజవర్గంలోని దాదాపు 100 చెరువులకు పైగా నీటితో నింపారు. ఈ ప్రాజెక్టులో పెండింగ్ పనులు పూర్తి చేయించడంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారు. చిన్న, చిన్న పనులు మినహా మేజర్ పనులు ఓకొలిక్కి వచ్చాయి. నిరంతర చేరికలతో టీఆర్ఎస్ మక్తల్ మరింత బలం పుంజుకుంది. ఊట్కూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవ నాన్ని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేత ప్రారంభింప చేయించారు. అలాగే మార్కెట్ యార్డులో హరితహారంలో శ్రీహరి ద్వారా మొక్కలు నాటించారు. సం గంబండ పరిధిలోని 46వ ప్యాకేజీ పనులను మంత్రి హరీశ్ రావు పర్యవేక్షణ చేశారు. మాగనూరు, కృష్ణ మండలాల్లో హరితహారంలో, మక్తల్‌లో గొర్రెల పంపిణీని మంత్రి లక్ష్మారెడ్డి ద్వారా చేయించారు.

ప్రణాళిక బద్ధంగా పేట అభివృద్ధి..

నారాయణపేట : నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నారు. పట్టణంలోని వార్డుల్లో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజలకు అవసరమైన సమస్యలను గుర్తిస్తున్నారు. జులైలో కోయిల్‌కొండ మండలంలో మిషన్ భగీరథ పథకంను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ద్వారా ప్రారంభింపజేశారు. నారాయణపేటలో నిర్వహించిన ప్రగతి సభలో కేటీఆర్ సమక్ష్యంలో మున్సిపల్ చైర్మన్(బీజేపీ) టీఆర్ఎస్‌లో చేరారు. ఇదే రోజున నారాయణపేట పట్టణంలో దాదాపు 12 కోట్ల రూపాయలతో మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. నారాయణపేటలో జరిగిన కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్ గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ చేశారు.

ఎత్తిపోతలతో కొల్లాపూర్..

కొల్లాపూర్ : నియోజకవర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఏడాది ఎక్కువ ప్రజల మధ్యనే గడిపారు. అభివృద్ధి పనులు కూడా పరుగులు పెట్టించారు. సాగునీటి వినియోగంపై దృష్టి పెట్టి నియోజకవర్గంలో అవకాశం ఉన్న ప్రతి పల్లెకు నీరందించే ప్రయత్నం చేశారు. అభివృద్ధి పనులు చూసిన ఇతర పార్టీల నాయకులంతా టీఆర్ఎస్‌లో చేరారు. ఏప్రిల్ 4న రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ద్వారా కొల్లాపూర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. సెప్టెంబర్ 8న వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పెద్దకొత్తపల్లి, చిన్నంబాయిలలో జరిగిన రైతు సమన్వయ సమితి సమావేశంలో పాల్గొన్నారు. జులై 12న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ద్వారా కోడేరులో జూనియర్ కళాశాల నూతన భవనం, కొల్లాపూర్‌లో పీజీ కళాశాల హాస్టల్ భవనాలకు మంత్రి జూపల్లి భూమి పూజ చేయించారు. భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ప్రాజెక్టుల సందర్శనలో ఎల్లూరు సందర్శనకు వచ్చి వెల్లారు.

అందుబాటులో లేని ఎమ్మెల్యే

కొడంగల్: ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఇక్కడ ఉన్న టీడీపీ క్యాడర్ పూర్తిగా అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరింది. మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ద్వితీయస్థాయి నాయకులంతా టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడం.. హైదరాబాద్‌కే పరిమితం కావడంతో పార్టీ మారినా పెద్దగా ప్రభావం పడలేదు. కొడంగల్ నియోజవర్గంలో మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్ , జూపల్లి, లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్ రెడ్డి గొర్రెల పంపిణీ చేపట్టారు. అలాగే పోలేపల్లి చెరువులో ఉచిత చేప విత్తనాలను మంత్రి తలసాని విడుదల చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బీటీరోడ్డు పనులకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపనలు చేశారు. మంత్రి మహేందర్ రెడ్డి కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లో పర్యటించి ఆర్టీసీ బస్ సౌకర్యాలను కల్పించారు. ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ ప్రజలకు అందు బాటులో ఉంటున్నారు.నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్‌చార్జి గురునాథ్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా..

వనపర్తి : నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఎక్కువ సమయం గడిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఎక్కువ సహకారం అందించేందుకు కృషి చేశారు. వాటిలో సీఎం సహాయనిధి నుంచి అత్యధికంగా ఆర్థిక సహాయం అందించారు. నియోజకవర్గంలోని గ్రామాల చెరువులకు సాగునీరందించేందుకు ఎన్నో నిద్రలేని రాత్రులను గడిపి సాగునీటిని సాధించి పెట్టారు. ఖిల్లా ఘణపురం కర్ణెతండాలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో డబుల్ బెడ్రూం ఇండ్లకు శంకుస్థాపన, వనపర్తిలో జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ద్వారా తొలి ఫిషరీస్ సైన్స్ కళాశాలను పెబ్బేరులో ప్రారంభించారు. పెబ్బేరులో ట్రాన్స్‌పోర్టు నూతన కార్యాలయ భవనం మంత్రులు మహేందర్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావుల ద్వారా ప్రారంభోత్సవం చేయించారు. అలాగే పెబ్బేరులో బాలికల పాలిటెక్నిక్ నూతన కళాశాల భవనాన్ని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి జూపల్లి , నిరంజన్‌రెడ్డి ప్రారంభించారు. పల్లెబస కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని దాదాపు 50 గ్రామాలకు పైగా ప్రజల మధ్య గడిపి వారి సమస్యలను గుర్తించి అభివృద్ధి పనుల మంజూరు చేశారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి నియోజకవర్గంలో తనకు ప్రభుత్వం కేటాయించిన నిధుల ద్వారా అభివృద్ధి పనులను పర్యవేక్షణ చేస్తూ కొనసాగారు.

బలమైన శక్తిగా టీఆర్‌ఎస్

నాగర్‌కర్నూల్ : నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇటీవల జల విజయయాత్ర చేపట్టి ప్రత్యేకంగా నిలిచారు. ఈ యాత్ర ప్రారంభోత్సవానికి మంత్రి హరీశ్ రావు రాగా, ముగింపు సమావేశానికి మంత్రి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. తిమ్మాజిపేట మండలం గుమ్మంకొండలో మసీదు ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం మహమూద్ అలి హాజరయ్యారు. 3వ విడత హరితహారంను నాగర్ కర్నూల్‌లో మంత్రి జూపల్లి ప్రారంభించారు. నియోజకవర్గంలో టీఆర్‌ఎస్ గతంలో కంటే బలమైన శక్తిగా ఎదిగింది. ఇదే నియోజవర్గానికి చెందిన కూచికుళ్ల దామోదర్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతూ కుమారుడి రాజకీయ అరంగేట్రం చేశారు. బీజేపీలో నాగం జనార్దన్‌రెడ్డి ఎ లాంటి కార్యక్రమాలు లేకుండానే 2017ను ముగించారు.

సాగునీటి కోసం ఎమ్మెల్యే కృషి

అచ్చంపేట: ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నియోజకవర్గ అభివృద్ధి కోసం చురుకైన పాత్ర పోషించారు. ఏడాది పొడవునా టీఆర్‌ఎస్‌లో చేరికలు కొనసాగాయి. సాగునీటి కోసం ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేశారు. కేఎల్‌ఐ ద్వారా నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలంతో పాటు ఇతర ప్రాంతాలకు సాగునీటిని తీసుకెళ్లే ప్రయత్నం చేసి చెరువులను నింపారు. రాష్ట్ర హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి ద్వారా అచ్చంపేట, సిద్దాపూర్, ఈగలపెంటల్లో నూతన పోలీస్ స్టేషన్ భవనాలను ప్రారంభిం చారు. అటవీశాఖ పరిధిలోని నల్లమల వ్యూ పాయింట్‌కు పర్యాటకులు వెళ్లేందుకు రెండు ప్రత్యేక వాహనాలను అటవీ శాఖ మంత్రి జోగు రామన్న ప్రారంభించారు. హరితహారం కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పోతుగంటి రాములును పార్టీ నియమించింది.

ఎంజీకేఎల్‌ఐ ద్వారా నిండిన 40 చెరువులు

కల్వకుర్తి : ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివద్ధి కోసం పలు చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా కల్వకుర్తికి ఎంజీకేఎల్‌ఐ సాగునీటిని అందించడంలో మంత్రి హరీశ్ రావు ప్రోత్సాహంతో కసిరెడ్డి తీవ్రంగా ప్రయత్నించి సక్సెస్ అయ్యారు. దీనికోసం మంత్రి హరీశ్ రావు దుందుభినదిలో అక్విడెక్ట్ నిర్మాణం పూర్తి చేయించి, కల్వకుర్తికి సాగునీరందిస్తామని చెప్పి చెరువులను నింపడంలో కీలకపాత్ర పోషించారు. కల్వకుర్తి పరిధిలోని దాదాపు 40 చెరువులను ఈ ఏడాదిలో ఎంజీకేఎల్‌ఐ ద్వారా నింపారు. ఎంజీకేఎల్‌ఐ సాగునీటిని కల్వకుర్తికి అందించేందుకు మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డిలు 6 దఫాలుగా పర్యటనలు చేశారు. ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు హరితహారంలో ఈత మొక్కలు నాటారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ గొల్ల, కురుమ సమావేశంలో పాల్గొన్నారు. మంత్రి పోచారం ఊర్కొండ మండలం రేవల్లిలో రెండు దఫాలు పర్యటించారు. మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డిలు హరితహారంలో మొక్కలు నాటారు. కల్వకుర్తిలోని నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనాన్ని ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. హోంమంత్రి నాయిని పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి జరుగుతున్న అభివృద్ధి పనులకంటే, విమర్శలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వచ్చారు.

చెక్కుల పంపిణీకే పరిమితం

గద్వాల : ఎమ్మెల్యే డీకే అరుణ నియోజకవర్గంలో పరిమిత కార్యక్రమాల్లోనే పాల్గొన్నారు. కేవలం కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లకు చెందిన చెక్‌ల పంపిణీ వంటివాటిలో పాల్గొన్నారు. స్థానిక కార్యక్రమాలకంటే.. హైదరాబాద్‌లోని పార్టీ కార్యక్రమాలకే ఎమ్మెల్యే ప్రాధాన్యతనిచ్చారు. జిల్లా దవాఖానలో డయాలసిస్ కేంద్రం, ఐసీయూలను, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. పలు దఫాలుగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి అధికారుల సమీక్షలు నిర్వహించారు. ధరూర్‌లో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం, బీచుపల్లి గురుకులంలో అదనపు తరగతి గదుల సముదాయంను ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా కృష్ణమోహన్‌రెడ్డి నియామకం అయ్యారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్ వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

ప్రొటోకాల్ వాదనలకే పరిమితమయ్యారు

అలంపూర్ : ఎమ్మెల్యే సంపత్‌కుమార్ నియోజవర్గంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదంటూ సమావేశాల్లోనే బహిరంగంగా వాదనలకు దిగడం..అనంతరం కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. జోగుళాంబ ఆలయ అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి పలుదఫాలుగా సమీక్షలు నిర్వహించారు. అలంపూర్ మండలం బుక్కాపురంలో బీటీ రోడ్డు పనులకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లు శంకుస్థాపనలు చేశారు. దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి జోగులాంబ ఆలయంలో జరిగిన చండీయాగంలో పాల్గొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ జోగుళాంబ దర్శనం చేసుకున్నారు.ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి కృషితో అలంపూర్‌కు వేదపాఠశాల మంజూరు, కల్యాణ మండపానికి రూ.5 కోట్లు మంజూరయ్యాయి.





టీఆర్‌ఎస్.. ప్రభంజనం

యాది
పొలిటికల్ రౌండప్

- బలమైన శక్తిగా టీఆర్‌ఎస్ పార్టీ..
- విస్తృతంగా పార్టీలో చేరికలు..
- వరంగల్ సభతో నూతనోత్సాహం..
- ఉనికి కోల్పోయిన టీడీపీ..
- పార్టీ పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ..
- ప్రజాగర్జనల పేరుతో సభలు..
- పార్టీ మారిన రేవంత్..
- సందిగ్ధంలో నాగం..
- పాదయాత్రతో సరిపెట్టిన సీపీఎం..
- బస్సుయాత్రతో సర్దుకున్న సీపీఐ..
- నామమాత్రపు కార్యక్రమాలతో బీజేపీ..
- నిరంతరం ప్రజలతో టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు..
- అభివృద్ధి పనులతో మంత్రుల పర్యటనలు..

వనపర్తి నమస్తే తెలంగాణ ప్రధాన ప్రతినిధి:

ఉమ్మడి పాలమూరులో టీఆర్‌ఎస్ బలమైన శక్తిగా ఎదిగింది. ప్రస్తుతం 9 మంది ఎమ్మెల్యేలతో టీఆర్‌ఎస్ ప్రజల్లోకి దూసుకపోతున్నది. వారికి తోడుగా మంత్రులు జూపల్లి, లక్ష్మారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో నిరంతరం ప్రజల మధ్యనే గడుపుతున్నారు. వారితో పాటు హైదరాబాద్ నుంచి వచ్చే ఇతర శాఖల మంత్రులు సహితం పాలమూరులో అభివృద్ధి పనుల కోసం పరుగెత్తుకుంటూ వచ్చారు. ప్రధానంగా డిప్యూటీ ఉప ముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావు, హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు, వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, అటవీ శాఖ మంత్రి జోగు రామన్నలు జిల్లాలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఎమ్మెల్యేల నుంచి మం త్రుల వరకు నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఎమ్మెల్యేలు ఆల వెం కటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మర్రి జనార్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, చిట్టెం రాంమోహన్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అంజయ్యయాదవ్‌లు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేస్తూ ముందుకు సాగారు. ఒకవైపు ప్రజా సమస్యలు.. మరోవైపు పార్టీ అభివృద్ధి అన్నట్లుగా వారి పర్యటనలు కొనసాగాయి. టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదటి, రెండవ సంవత్సరంలో ఇతర పార్టీల్లోని ముఖ్యమైన నాయకులు, పదవులున్న ప్రజా ప్రతినిధులంతా టీఆర్‌ఎస్‌లో చేరితే, మూడో ఏట ద్వితీయ స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలంతా టీఆర్‌ఎస్‌లో చేరి బలమైన శక్తిగా పార్టీని నిలబెట్టుకున్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ రాజీపడకుండా మంత్రులు పరుగులు పెట్టించారు.

రేవంత్ కాంగ్రెస్‌లో చేరిక..

టీడీపీ వర్కింగ్ ప్రసెడెంట్, కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లాలో తలపండిన నాయకులున్న కాంగ్రెస్‌లో రేవంత్‌రెడ్డి చేరిక అంతగా ప్రభావం చూపలేదు. ఊహించింది ఒకటి.. జరిగింది మరొకటి అన్నట్లుగా రేవంత్ చేరికతో కాంగ్రెస్ పార్టీ పరిరక్షణ చర్యలకు శ్రీకారం చుట్టింది. రేవంత్ చేరికకు ముందు ఢిల్లీ వెళ్లి ఆయన ప్రత్యేకంగా తయారు చేసుకున్న లిస్టును పార్టీ అధినేత రాహుల్ గాంధీకి అందివ్వడం.. వారిలో అందరు పార్టీలో చేరకపోవడంతో ఇతర ఆలోచనలకు దారితీసింది. ఆ లిస్టులో ఉన్న నాయకులకు వచ్చే ఎన్నికల్లో టికె ట్లు ఇవ్వాలన్న డిమాండ్‌తోనే ఇచ్చారని చర్చ జరిగింది. అయి తే,కాంగ్రెస్‌లో అంతర్గతంగా అసెంబ్లీ టికెట్ల గోల మొదలైంది. ఇటీవల అచ్చంపేట, జడ్చర్లల్లో ప్రజాగర్జన పేరిట సభలను నిర్వహించగా, రేవంత్ నోటి దురుసు ప్రదర్శనకే సభలు నిలిచాయి.

వనపర్తి, గద్వాల, కల్వకుర్తి, అలంపూర్‌ల నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా చిన్నారెడ్డి, డీకే అరుణ, వంశీ చంద్ రెడ్డి, సంపత్ కుమార్‌లు ప్రాతినిధ్యం వహిస్తుండగా, గతంలో మంత్రిగా ఉన్నప్పుడు డీకే అరుణ జిల్లా కాంగ్రెస్‌ను ఒంటిచేత్తో నడిపించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి చేరికతో జిల్లా కాంగ్రెస్ పార్టీని ఎలా ముందుకు నడిపిస్తారోనని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. ఎమ్మెల్యేలుగా ఉన్న స్థానాల్లో మాత్రం కొంతమేర తమ ఉనికిని చాటుకోగా,మిగిలిన ప్రాంతాల్లో మాత్రం కాంగ్రెస్ 2017లో చెప్పుకోదగ్గ కార్యక్రమాలేవీ లేకుండానే ముగించింది.

ఉనికేలేని టీడీపీ..

ఉమ్మడి పాలమూరులో టీడీపీ ఉనికి లేకుండా పోయింది. టీడీపీకి కొడంగల్ ఎమ్మెల్యే ఉన్నా.. ఏనాడు పార్టీ కార్యక్రమాలను నిర్వహించిన చరిత్రలేదు. ఇక ఆయన కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో ఇక టీడీపీ ఉనికి ప్రశ్నార్థకంలో పడింది. టీడీపీలో ఉన్న ముఖ్యులంతా ఇప్పటికే టీఆర్‌ఎస్‌లో చేరగా, ఇక అక్కడక్కడ మిగిలిన వారు తమ సొంత పనులకే పరిమితమయ్యారు. తెలంగాణ అభివృద్ధి వ్యతిరేక పార్టీగా ప్రజల్లో ముద్రవేసుకున్న టీడీపీకి తెలంగాణలో ఆదరణ కష్టమన్న బావనతో ఆపార్టీకి చెందిన గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు కూడా టీఆర్ ఎస్‌లో చేరి సొంత రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని నిశ్చయించుకున్నారు. వనపర్తిలో రావుల చంద్రశేఖర్ రెడ్డి, మక్తల్, దేవరకద్రల్లో కొత్తకోట దయాకర్ రెడ్డి, సీతాదయాకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బక్కని నరసింహులు మాత్రమే టీడీపీ తెరపై కనిపించే నాయకులు. జిల్లాలో కార్యక్రమాలు చేసింది లేదు.. పార్టీని పైకి తెచ్చేది లేదన్నట్లుగా 2017లో మరింత ఉనికిని కోల్పోయినట్లుగా టీడీపీ ప్రస్తానం నిలిచింది.

పాదయాత్రతో సీపీఎం..

తెలంగాణ సమగ్రాభివృద్ధి–సామాజిక న్యాయం పేరుతో రాష్ట్రంలో 4200 కిలోమీటర్లు.. 5 నెలల లక్ష్యంతో సీపీఎం రాష్ట్ర కమిటీ పాదయాత్రను చేపట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి పాలమూరులోను పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో సీపీఎం 12 రోజుల పాటు పాదయాత్రను నిర్వహించింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసమంటూ చేపట్టిన ఈ పాదయాత్ర ఇలా వచ్చి అలా వెళ్లిపోయింది. ఎప్పటిలాగే ప్రాం గణం దాటాకా.. నీవెవరో.. నేనెవరో అన్నట్లుగా కార్యక్రమాలు సాగాయి. దీంతో పాటు ఆయా ప్రాంతాల్లోని స్థానిక సమస్యలతో సీపీఎం వివిధ కార్యక్రమాలను చేపట్టింది. అంగన్‌వాడీ, ఆశ వర్కర్ల సమస్యలంటూ వివిధ కార్యక్రమాలతో సీపీఎం 2017ను కొనసాగించింది.

బస్సు యాత్రతో సీపీఐ..

రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సుయాత్ర సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వారి యాత్ర అక్టోబర్ నెలలో ఉమ్మడి పాలమూరులో 6రోజుల పాటు కొనసాగింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసమంటూ చేపట్టిన బస్సుయాత్రతో సీపీఐ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసింది. అంతకు మించి పెద్దగా చెప్పుకోదగ్గ కార్యక్రమాలు ఏమీ నిర్వహించలేదు. కొన్ని ప్రాంతాల్లో స్థానిక సమస్యలపై ఒకటి, రెండు కార్యక్రమాలు మినహాయిస్తే చెప్పుకునేవి లేవు.

బీజేపీ అంతంతే..

కేంద్రంలో అధికారం చేపట్టిన బీజేపీ సహితం ఉమ్మడి పాలమూరులో చెప్పుకోదగ్గ కార్యక్రమాలు చేపట్టలేకపోయింది. పార్టీ కార్యక్రమాలు.. ప్ర జా సమస్యల కార్యక్రమాలు సహితం ఉనికిలేకుండా పోయాయి. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సబ్‌కా సాథ్.. సబ్‌కావికాశ్ కార్యక్రమంలో కేంద్ర ఐటీ శాఖ సహాయ మంత్రి పీపీ చౌదరి పాల్గొన్న సభ మినహాయిస్తే.. చెప్పుకునేందుకు మరొకటి లేదు. నూతన జిల్లా కార్యవర్గాలు ఏర్పడిన సందర్భంలో కొన్ని కార్యక్రమాలతో కనిపించడం తప్పా.. చెప్పుకోదగ్గ కార్యక్రమాలు నిర్వహించలేదు. దీంతో 2017ను అత్యంత సాదాసీదాగానే బీజేపీ ముగించింది.

నాగం పరిస్థితి గందరగోళం..

బీజేపీలో కొనసాగుతున్న నాగం జనార్దన్‌రెడ్డి ప్రస్తుతం గందరగోళంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది.ఉన్న పార్టీలో చురుకుగా కనిపించక పోవడం.. మరోపార్టీలోకి వెళతారని బలంగా ప్రచారం కావడంతో నాగంకు ఎటూపాలుపోని పరిస్థితి ఎదురైంది. బీజేపీలో చేరిన నాగం ముందు నుంచి ఆ పార్టీలోని సీనియర్ జిల్లా నాయకులతో సన్నిహితంగా ఉండటం లేదని చర్చ కొనసాగుతున్నది. పై స్థాయిలో ఒకరిద్దరి నాయకుల పేర్లతో చెలామణి అయినా స్థానికంగా అనుకున్నంత బీజేపీలో నాగంకు కలసి రావడం లేదు. దీంతో 2017 యావత్తు నాగంకు సందిగ్ధంతోనే ముగిసింది.





అభివృద్ధి పథంలో దేవరకద్ర..

దేవరకద్ర నియోజవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని గ్రామాలకు సాగునీటిని అందించడంలో ఎమ్మెల్యే తనదైన పాత్ర పోషించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే ఎమ్మెల్యే అన్నట్లుగా వరుసగా నెల రోజులపాటు నియోజకవర్గంలో పర్యటనలు చేశారు. సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా అత్యధిక మందికి ఆర్థిక సహాయం అందించారు. సాగునీటి వసతిలేని అడ్డాకుల, మూసాపేట మండలాలకు ఖిల్లాఘణపూర్ బ్రాంచికెనాల్ ద్వారా పదివేల ఎకరాలకు సాగునీరందించే ప్రయత్నం చేశారు. హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి,ఎంపీ జితేందర్ రెడ్డిలు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవరకద్రలో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ గొర్రెల పంపిణీ, మంత్రి హరీశ్‌రావు ద్వారా ప్రాజెక్టులపై సమావేశం జరిగింది. నిజాలాపూర్‌లో డబుల్‌బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవాన్ని మంత్రి లక్ష్మారెడ్డితో చేయించారు. అప్పరాల–తిప్పడంపల్లి గ్రామాల మధ్య ఊకచెట్టు వాగుపై ఐదున్నర కోట్లతో బిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. కొత్తకోటలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే ఆల ప్రారంభించారు.

అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న పాలమూరు..

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ నిత్యం జనం నాలుకలో ఉండే నాయకుడిగా గుర్తింపుతెచ్చుకున్నారు. జిల్లా కేంద్ర అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇతర పార్టీల నుంచి టీఆర్‌ఎస్‌లో చేరికలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి. మున్సిపల్ చైర్మన్ రాధా అమర్(కాంగ్రెస్), టీడీపీ ఫ్లోర్ లీడర్ కృష్ణమోహన్‌లతోపాటు పలువురు కౌన్సిలర్లు టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి కేటీఆర్ ద్వారా నూతన కలెక్టరేట్ నిర్మాణం, బైపాస్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజలు చేయించారు. మహబూబ్‌నగర్‌లో డబుల్‌బెడ్ రూం ఇండ్ల ప్రారంభోత్సవం మంత్రి కేటీఆర్ ద్వారా చేయించారు. మంత్రులు మహేందర్ రెడ్డి ద్వారా నూతన బస్సులు ప్రారంభోత్సవం, తలసాని శ్రీనివాస యాదవ్ ద్వారా గొర్రెల పంపిణీలను ఎమ్మెల్యే చేయించారు. మయూరి నర్సరీ అభివృద్ధిలో పార్క్‌ను ఏర్పాటు చేసి మంత్రి కేటీఆర్, హరీశ్‌రావులను సందర్శనకు రప్పించారు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ద్వారా పాలమూరు యూనివర్శిటీ, ఎంవీఎస్ కళాశాలల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మినీ ట్యాంక్‌బండ్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఇండస్ట్రీయల్ పార్క్ కోసం గట్టి ప్రయత్నం చేసి ఓ రూపానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ తీసుకువచ్చారు.

ప్రజలకు అందుబాటులో మంత్రి..

వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న లక్ష్మారెడ్డి నిత్యం ఎమ్మెల్యే కంటే ఎక్కువగా జడ్చర్ల, రాష్ట్ర ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేయిస్తున్నారు. నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని కాంగ్రెస్, టీడీపీల నుంచి టీఆర్‌ఎస్‌లోకి భారీ స్థాయిలో వలసలు కొనసాగుతున్నాయి. బాదేపల్లి పట్టణంలోని ఎర్రగట్టు వద్ద మంత్రి కేటీఆర్ మిషన్ భగీరథ పనులను ప్రారంభించారు. మంత్రులు హరీశ్ రావు, జూపల్లి, లక్ష్మారెడ్డిలు మిడ్జిల్ మండలం చిల్వేరు సమీపంలో దుందుభినదిపై నిర్మాణం జరుగుతున్న అక్విడెక్ట్ పనుల దగ్గర రాత్రి బస చేసి పనుల వేగానికి ప్రయత్నించారు. జడ్చర్ల పట్టణంలో జరిగిన మైనార్టీల అభివృద్ధి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహామూద్ అలీ, మంత్రి లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు. హరితహారంలో డీటీసీలో మంత్రులు జోగురామన్న, లక్ష్మారెడ్డిలు మొక్కలు నాటారు.

భీమాతో మక్తల్‌కు కృష్ణమ్మ..

మక్తల్ : ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. భీమా–1 ద్వారా నియోజవర్గంలోని దాదాపు 100 చెరువులకు పైగా నీటితో నింపారు. ఈ ప్రాజెక్టులో పెండింగ్ పనులు పూర్తి చేయించడంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారు. చిన్న, చిన్న పనులు మినహా మేజర్ పనులు ఓకొలిక్కి వచ్చాయి. నిరంతర చేరికలతో టీఆర్‌ఎస్ మక్తల్ మరింత బలం పుంజుకుంది. ఊట్కూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవ నాన్ని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేత ప్రారంభింప చేయించారు. అలాగే మార్కెట్ యార్డులో హరితహారంలో శ్రీహరి ద్వారా మొక్కలు నాటించారు. సం గంబండ పరిధిలోని 46వ ప్యాకేజీ పనులను మంత్రి హరీశ్ రావు పర్యవేక్షణ చేశారు. మాగనూరు, కృష్ణ మండలాల్లో హరితహారంలో, మక్తల్‌లో గొర్రెల పంపిణీని మంత్రి లక్ష్మారెడ్డి ద్వారా చేయించారు.

ప్రణాళిక బద్ధంగా పేట అభివృద్ధి..

నారాయణపేట : నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నారు. పట్టణంలోని వార్డుల్లో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజలకు అవసరమైన సమస్యలను గుర్తిస్తున్నారు. జులైలో కోయిల్‌కొండ మండలంలో మిషన్ భగీరథ పథకంను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ద్వారా ప్రారంభింపజేశారు. నారాయణపేటలో నిర్వహించిన ప్రగతి సభలో కేటీఆర్ సమక్ష్యంలో మున్సిపల్ చైర్మన్(బీజేపీ) టీఆర్‌ఎస్‌లో చేరారు. ఇదే రోజున నారాయణపేట పట్టణంలో దాదాపు 12 కోట్ల రూపాయలతో మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. నారాయణపేటలో జరిగిన కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్ గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ చేశారు.

ఎత్తిపోతలతో కొల్లాపూర్..

కొల్లాపూర్ : నియోజకవర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఏడాది ఎక్కువ ప్రజల మధ్యనే గడిపారు. అభివృద్ధి పనులు కూడా పరుగులు పెట్టించారు. సాగునీటి వినియోగంపై దృష్టి పెట్టి నియోజకవర్గంలో అవకాశం ఉన్న ప్రతి పల్లెకు నీరందించే ప్రయత్నం చేశారు. అభివృద్ధి పనులు చూసిన ఇతర పార్టీల నాయకులంతా టీఆర్‌ఎస్‌లో చేరారు. ఏప్రిల్ 4న రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ద్వారా కొల్లాపూర్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. సెప్టెంబర్ 8న వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పెద్దకొత్తపల్లి, చిన్నంబాయిలలో జరిగిన రైతు సమన్వయ సమితి సమావేశంలో పాల్గొన్నారు. జులై 12న ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ద్వారా కోడేరులో జూనియర్ కళాశాల నూతన భవనం, కొల్లాపూర్‌లో పీజీ కళాశాల హాస్టల్ భవనాలకు మంత్రి జూపల్లి భూమి పూజ చేయించారు. భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు ప్రాజెక్టుల సందర్శనలో ఎల్లూరు సందర్శనకు వచ్చి వెల్లారు.

అందుబాటులో లేని ఎమ్మెల్యే

కొడంగల్: ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఇక్కడ ఉన్న టీడీపీ క్యాడర్ పూర్తిగా అధికార టీఆర్‌ఎస్ పార్టీలో చేరింది. మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ద్వితీయస్థాయి నాయకులంతా టీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడం.. హైదరాబాద్‌కే పరిమితం కావడంతో పార్టీ మారినా పెద్దగా ప్రభావం పడలేదు. కొడంగల్ నియోజవర్గంలో మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్ , జూపల్లి, లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్ రెడ్డి గొర్రెల పంపిణీ చేపట్టారు. అలాగే పోలేపల్లి చెరువులో ఉచిత చేప విత్తనాలను మంత్రి తలసాని విడుదల చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బీటీరోడ్డు పనులకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపనలు చేశారు. మంత్రి మహేందర్ రెడ్డి కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లో పర్యటించి ఆర్టీసీ బస్ సౌకర్యాలను కల్పించారు. ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ ప్రజలకు అందు బాటులో ఉంటున్నారు.నియోజకవర్గ టీఆర్‌ఎస్ ఇన్‌చార్జి గురునాథ్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI EXTREME టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50		

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
	ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వనపర్తి

ntnews.com ntwanparthy.com

పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఖిల్లాఘణపురం : రాష్ట్రప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పిలిప్స్ ఎల్ఈడీ బల్బుల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరిలాల్ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న దివ్య నవ్య దుకాణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ బల్బులను సర్పంచు సామ్యానాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ బల్బులు కొనలాంటే రూ.100కు పైగా ఉండేదని, ఇప్పుడు కేవలం రూ.65కే అందుబాటులో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో విక్రమ్, రాజు, రమేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

రక్త యూనిట్ల సేకరణలో రెడ్‌క్రాస్ టాప్

వనపర్తి వైద్యం : జిల్లా వ్యాప్తంగా రక్తయూనిట్ల సేకరణలో రెడ్ క్రాస్ అత్యధిక శిబిరాలు నిర్వహించిందని రెడ్‌క్రాస్ కన్వీనర్ ఖాజాఖుతుబుద్దీన్, రెడ్ క్రాస్ పాలక వర్గ సభ్యులు అమర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017 జూన్ నెలలో గవర్నర్, కలెక్టర్ శ్వేతామహంతి, ఎస్పీ రోహిణిప్రియదర్శినిలకు గోల్డ్ మెడల్‌లతో పాటు ప్రశంసాపత్రాలు అందించారని తెలిపారు. జిల్లా పరిధిలో అత్యధిక రక్త యూనిట్ల సేకరణ చేయడం జరిగిందని తెలిపారు. 9 సంవత్సరాల కాలంలో సగటున ప్రతి సంవత్సరం 30 క్యాంపుల ద్వారా 12 నుంచి 1300 యూనిట్ల రక్త సేకరణ చేయడం జరిగిందన్నారు. 2017 జనవరి నుంచి డిసెంబర్ 30 వరకు 61 క్యాంపుల ద్వారా 3269 యూనిట్ల రక్తం సేకరించామన్నారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలని వినతి

వనపర్తి వైద్యం : స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో శనివారం డీఆర్‌వో చంద్రయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు కృష్ణవంశీ మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్ షిప్ ఆధారంగానే విద్యను కొనసాగిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని వినతిలో పేర్కొన్నట్లు కోరారు. వినతి ఇచ్చిన వారిలో యాదగిరి, నరేందర్, రాజు రాజేష్, శివ తదితరులు ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన

పెద్దమందడి : ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకొని స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్ భరత్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఒక్కరు, ఇద్దరు చొప్పున స్వచ్ఛత వలంటీర్లను తీసుకుని ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మరుగుదొడ్లు నిర్మించుకుంటే కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించి ప్రతి ఇంటిదగ్గర మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో కుర్మయ్య, ఎస్‌బీఎం రిసోర్స్ పర్సన్ రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధోత్సవం

పెద్దమందడి : మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి మహబూబే సుబ్‌హానీ గంధోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉర్సు నిర్వాహకులు మహమ్మద్ హన్నన్ ఇంటి నుంచి రాత్రి 10:30 గంటలకు ఒంటెలపై గంధాన్ని భారీ ఊరేగింపుతో దర్గాకు తీసుకెళ్లారు. అర్ధరాత్రి 2:30 గంటలకు గంధా న్ని మహబూబే సుబ్‌హాని దర్గాలో సమర్పించారు. అనంతరం దర్గా దగ్గర ఖవ్వాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ గఫార్‌మియా దైవ సందేశాన్ని వినిపించారు. శనివారం ఉదయం దీపారాధన కార్యక్ర మం నిర్వహించారు. అనంతరం మహబూ బే సుబ్‌హాని 9వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు ప్రారంభం కాగా ఉర్సుకు వచ్చిన భక్తులు ఫాతేహాలు, చాదర్లు సమర్పించారు.



శుక్రవారం రాత్రి దర్గా వద్దకు గంధాన్ని తీసుకెళ్తున్న దృశ్యం

నేనున్నాను..

దివ్యాంగులకు అండగా సీఎం కేసీఆర్



- వివాహ కానుకగా లక్ష రూపాయలు
- జీవనోపాధికోసం రుణ సౌకర్యం
- అవసరమైన వారికి త్రీవీలర్, ట్రైసైకిల్, ఇతర పరికరాలు
- ఇప్పటికే జిల్లాకు రూ.40 లక్షలు మంజూరు
- లబ్ధిపొందిన 60 మంది దివ్యాంగులు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

తోటి మనిషిని మనిషిగా చూడలేని ఈ రోజుల్లో దివ్యాంగులకు అండగా నేనున్నానని సీఎం కేసీఆర్ వారి పెళ్లి కానుక రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచారు. ఆధునిక సాంకేతికత ఎంత పెరిగినా.. మనిషిని మనిషిగా అర్థం చేసుకోలేని నేటి పరిస్థితుల్లో ఆర్థిక చేయూతనిస్తూనే దివ్యాంగుల వివాహ కానుకను పెంచడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



వనపర్తి టౌన్ : తోటి మనిషిని మనిషిగా చూడలేని ఈ రోజుల్లో దివ్యాంగులకు అండగా నేనున్నానని సీఎం కేసీఆర్ వారి పెళ్లి కానుక రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచారు. నేటి ఆధునిక కాలంలో ఉరుకులు, పరుగులతో జీవితాలు గడుపుతున్నారు. ఆధునిక సాంకేతికత ఎంత పెరిగినా అంతే స్థాయిలో మానవీయ విలువలు దిగజారిపోతున్నాయి. మనిషిని మనిషిగా అర్థం చేసుకోలేనటువంటి నేటి పరిస్థితుల్లో ఆర్థిక చేయూతనిస్తునే దివ్యాంగుల వివాహ కానుకను సీఎం కేసీఆర్ పెంచారు. దీంతో జిల్లాలో దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ పలు చోట్ల పాలాభిషేకాలు చేశారు. యూనిసెఫ్, జాతీయ మహిళా, బాలబాలికల చట్టాలు కూడా అందరు సమానమే అందరూ ఎదగాలనే సదుద్దేశ్యంతో బాల్యదశ, పాఠశాల స్థాయి నుంచే భవిత విద్య (సాధారణ పిల్లలతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు) కూడా తరగతి గదుల్లోనే బోధన చేస్తున్నారు. నిరక్షరాస్యులైన దివ్యాంగులకు శారీరక, మానసిక, వినికిడి, దృష్టి, మూగ, చెవిటి, తదితర వైకల్యం కలిగిన వారిని గుర్తించి భవిత కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు శిక్షణతో పాటు ఉచిత అలవెన్స్‌ను ప్రభుత్వం అందిస్తుంది. మరికొన్ని సందర్భాలలో ఇంటివద్దనే సేవలు అందిస్తున్నారు. వయోజనులైన అంగవైకల్యం కలిగిన వారికి ప్రతి నెల రూ.1500 పింఛన్ అందజేస్తుంది. వారికి ఉచితంగా ట్రైసైకిళ్లు, పంక కర్రలు, మడక కర్రలు, త్రీవీలర్స్, వినికిడి మిషన్స్ అందజేస్తున్నారు.. అదేవిధంగా ఆర్థికంగా ఎదిగేందుకోసం బ్యాంకుల ద్వారా సబ్సిడీపై రుణ సదుపాయాలను కూడా అందజేస్తున్నారు.

వివాహాలకు ప్రోత్సాహం..

దివ్యాంగుల వివాహాలను ప్రోత్సహించేందు కోసం ప్రభుత్వం గతంలో రూ.50 వేలు ఇచ్చేవారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచింది. ఈ పథకం ద్వారా దివ్యాంగులను వివాహం చేసుకుంటే ప్రోత్సాహకంగా రూ.1లక్ష అందజేస్తారు. జిల్లాలో ఇప్పటివరకు 60 మందికి ప్రోత్సాహక నగదును అందజేశారు. జిల్లాలోని మండలాల వారీగా ఆత్మకూర్ 5, ఖిల్లాఘణపురంలో 11, కొత్తకోటలో 7, పాన్‌గల్‌లో 5, పెద్దమందడి 5, వనపర్తి 6, పెబ్బేర్‌లో ఇద్దరికి, మిగతా మండలాల్లో కూడా ప్రోత్సాహక నగదును అందజేశారు.

రూ.40లక్షలు మంజూరయ్యాయి

వనపర్తి జిల్లాకు ఈ ఏడాది దివ్యాంగుల వివాహాల కోసం రూ.40లక్షల నిధులు మంజురయ్యాయి. వివాహాలు చేసుకున్న దివ్యాంగులకు రూ.50వేల చొప్పున మంజురు చేశాం. ఉపాధి కల్పన కోసం మరో రూ.40లక్షలు నిధులు ఉండగా జిల్లా వ్యాప్తంగా 15 మందికి రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు బ్యాంకుల సహకారంతో ఉపాధి కోసం నిధులు మంజూరు చేశాం. ప్రభుత్వం వివాహ ప్రోత్సాహకం లక్షరూపాయలకు పెంచడం హర్షనీయం.

- వరప్రసాద్ జిల్లా శిశు, వికలాంగుల సంక్షేమ అధికారి

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో సుశీందర్‌రావు

వనపర్తి విద్యావిభాగం : డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను శనివారం డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీటీఎఫ్ వృత్తి నిబంధనలతో పాటు సామాజిక బాధ్యతలు కలిగి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చే యడంలో డీటీఎఫ్ సంఘం కృషి చేయాలని వారు కోరా రు. డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యేసేపు మాట్లాడుతూ రాష్ట్రం లో కామన్ విద్యా విధానానికి పోరాటం చేస్తున్నామని, ప్ర భుత్వ విద్యారంగంలో మౌళిక సదుపాలయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

పట్టణ అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు

వనపర్తి రూరల్ : పట్టణంలోని నల్ల చెరువు కట్ట వెడల్పు నిర్మాణంలో నాసిరకం పనులు అంటు ఆరోపణలు చేయడం సరికాదని, వారి స్వప్రయోజనాల కోసమే ఆరోపణలు చేస్తున్నారని జిల్లా గ్రంథలయ చైర్మన్ బోలమోని లక్ష్మయ్య అన్నారు. శనివారం నిరంజన్‌రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రమేష్‌గౌడ్‌తో కలిసి మాట్లాడారు. వనపర్తి జిల్లా అభివృద్ధి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. అందులో భాగంగానే పాత బజారు ప్రాంతంలోని నల్ల చెరువు కట్టను సుందరీకరణ చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే సంకల్పంతో చెరువు కట్ట వెడల్పునకు శ్రీకారం చుట్టారని అన్నారు. పనులు నాణ్యతగా చేపట్టేందుకు ఎప్పటికప్పుడు నిరంజన్‌రెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ పనులపై ఆరోపణలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మీరు ఎన్ని ఆరోపణలు చేసినా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు. అడ్డుకునే ప్రయత్నం చేసినా ప్రజలే తగిన బుద్ది చెబుతారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకర్‌నాయక్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టుయాదవ్, చిట్యాల వెంకట్రావ్, మార్కెట్‌యార్డు చైర్మన్ రవి, వెంకటేష్‌సాగర్, శ్రీనువాసులు నాయుడు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పెద్దమందడి : మండలంలోని బలిజపల్లి-జంగామాయిపల్లి జంట గ్రామంలోని కిడ్స్ వరల్డ్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థి ఉపాధ్యాయులను ఎంఈవో కస్నానాయక్, ప్రైవేట్ పాఠశాలల యాజమన్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆచారి అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును.. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

పెద్దమందడి : పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శేఖర్ శనివారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి దానిని ఆమోదింపజేయాలని అన్నారు. జనవరి 1నుంచి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దీక్షలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

విజయవంతం చేయండి

వనపర్తి వైద్యం:ఫ్రెండ్స్ హెల్ఫ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా దవాఖానలో నిర్వహించే రక్తదాన శిబిరానికి యువకులు అధికసంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు శివ వెంకట ప్రసాద్, మహేష్, రాఘవేంద్రలు శనివారం ఒక ప్రకటనలో కోరారు.



యశోధరను సన్మానిస్తున్న మెజిస్ట్రేట్, బార్ అసోషియేషన్ ప్రతినిధులు

కోర్టులో ఘనంగా పదవీ విరమణ మహోత్సవం

ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : పట్టణంలోని సివిల్‌కోర్టులో పదవీ విరమణ మహోత్సవం ఘనంగా జరిగింది. కోర్టులో సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న యశోధర శనివారం పదవీవిరమణ పొందారు. ఐదేళ్లుగా ఆత్మకూరు కోర్టులో బాధ్యతలు చేపట్టిన ఆమెకు స్థానికంగా ఘన సన్మానం లభించింది. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ జీవన్ సూరజ్‌సింగ్ ఆమెను ఘనంగా సత్కరించారు. స్థానిక బార్ అసోషియేష న్ అధ్యక్షుడు వై. తిప్పారెడ్డి ఆమె సేవలను కొనియాడుతూ పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్‌గౌడ్, న్యాయవాదులు బి. వెంకటరత్నం, అశోక్‌కుమార్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, రాములు, ముక్తేశ్వర్ పాల్గొన్నారు.

నర్సింహ్మాగౌడ్‌ను సన్మానించిన టీఆర్‌ఎస్ నాయకులు



నర్సింహ్మాగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మదనాపురం : ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ్మాగౌడ్‌ను టీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. మండలంలోని అజ్జకొల్లు గ్రామానికి చెందిన నర్సింహ్మాగౌడ్ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీపీ చాంబర్‌లో టీఆర్‌ఎస్ నాయకుడు కృష్ణయ్య, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, రైతుసంఘం జిల్లా సభ్యులు రవిందర్‌రెడ్డి, భీంరెడ్డిలు నర్సింహ్మాగౌడ్‌కు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింహ్మాగౌడ్ నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నర్సింహ్మాగౌడ్ ఉద్యోగుల సంఘం జిల్లా, మండల కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్‌గౌడ్, ప్రచార కార్యదర్శి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, మండల అధ్యక్షుడిగా రాంచందర్, ఉపాధ్యక్షుడిగా రాఘవులను నియమించారు.

ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

వనపర్తి క్రైం : ప్రైవేటు, కార్పొరేట్ బడులల్లో ఫీజులు భారీగా పెంచుతూ విద్యార్థుల తల్లి దండ్రులపై ఫీజుల గుదిబండ మోపుతున్నారని, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు ఆందోళన చేసి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని గోపాలకృష్ణ అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మార్చి 2017లో ఫీజుల నియంత్రణకోసం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీని వేసిందన్నారు. ఈ కమిటీ కార్పొరేట్ పాఠశాల యాజమానులకు ఫీజు నియంత్రణ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకురావాలని ఆయన కోరారు. పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు, అర్హత లేని సిబ్బంది, వారికి వేతనాలు, ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలు పాటించని పాఠశాలలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో పట్నం సంఘం నాయకులు బీసన్న, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

నేడు పెద్దమందడిలో డ్రంక్ అండ్ డ్రైవ్ విధులు

పెద్దమందడి : పట్టణ కేంద్రంలో ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం తెల్లవారుజాము 5 గంటల వరకు డ్రంగ్ అండ్ డ్రైవ్ విధులు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ లెనిన్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ రోహిణీ ప్రియదర్శిణి ఆదేశాల మేరకు పట్టణ, గ్రామాలలోని వీధులలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టం, బ్యాండ్ శబ్దం వంటివి రోడ్లమీద కానీ వీధులలో గాని పెట్టకూడదని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిరంజన్‌ఖాన్

గోపాల్‌పేట : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డ సంఘటన మండలంలోని పొల్కెపహాడ్ గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు మండల కేంద్రానికి చెందిన నిరంజన్ ఖాన్ తన టీవీఎస్ మోటర్ సైకిల్‌పై పొల్కెపహాడ్ శివారులోని తన వ్యవసాయ పొలంవద్దకు వెళ్లి తిరుగు ప్రయాణంలో గోపాల్‌పేట వస్తుండగా గోపాల్‌పేట నుంచి తూడుకుర్తి వెలుతున్న లారీ ఎదురుగా వస్తున్న టీవీఎస్‌ను ఢీకొనగా టీవీఎస్‌పై ప్రయాణిస్తున్న నిరంజన్‌ఖాన్ కిందపడి కుడికాలు విరిగింది. సంఘలన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు. గాయపడ్డ నింజన్‌ఖాన్‌ను వనపర్తి ప్రభుత్వ దవాఖానకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ దవాఖానకి తరలించారు. ఈ సంఘునపై భార్య గౌషియా బేగం ఫిర్యదు మేరకు లారీ డ్రైవరు చిట్యాల చెన్నయ్యపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై సుబ్బరాజు తెలిపారు.

ఎంజీకేఎల్‌ఐ డిస్టిబ్యూటర్ కాలవను పరిశీలించిన ఎమ్మెల్యే చిన్నారెడ్డి



ఎంజీకేఎల్‌ఐ కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

గోపాల్‌పేట : మండలంలోని ఏదుల గ్రామ పంచాయతీ పరిధిలోని అనంతపురం గ్రామానికి ఎంజీకేఎల్‌ఐ నీటిని అందించేందుకు డిస్టిబ్యూటర్ కాలువను ఏర్పాటు చేస్తున్నారు. కాలువ పనులు పూర్తికాక మధ్యలోనే నిలిచిపోయాయి. శనివారం నిలిచిపోయిన కాలువ పనులను వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి పరిశీలించారు. కాలువ ద్వారా సాగు నీరు అందించేందుకు కాలువ పనులు త్వరగా పూర్తి చేసేందుకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. అనంతరం రేవల్లి ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన దవాఖాన అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. రోగులకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలని దవాఖాన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఈఈ ప్రతాప్‌రెడ్డి, డీఈసత్యనారాయణగౌడ్, పార్టీ నాయకులు జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, సురేష్‌గౌడ్, చింతకుంట శంకర్‌రెడ్డి, నాగన్నగౌడ్, కేశవులు, రాములు, శేషయ్య, సుల్తాన్‌అలీ, పర్వతాలు తదితరులు ఉన్నారు.

పాఠశాలల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

ధరూర్ : ధరూర్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శనివారం ధరూర్ మండల పరిషత్ కార్యాలయంలో శాలశుద్ధి కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారి నరేష్ కుమార్, ఎంఈవో సురేష్ కుమార్‌లు హాజరై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రతి పాఠశాలకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ వెబ్ సైట్‌లో పొందుపర్చాలని, ప్రధానంగా పాఠశాల మౌలిక వసతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంఖ్య, మధ్యాహ్న భోజన పథకం బిల్లులు, ఇతర సమాచారా లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి వెబ్‌సైట్‌లో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు నర్సింలు, బతుకన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా నోడల్ అధికారి, ఎంఈవో















చేనేత హస్త కళలతో..

నిరుద్యోగులకు ఉపాధి

వనపర్తి సాంస్కృతికం : దేశ సంస్కృతిలో అంతర్భాంగమైన హస్తకళలు, చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత ఉండేది. అగ్గిపెట్టెలో పట్టు చీరను మలిచిన అద్భుతమైన కళనైపుణ్యాన్ని కలిగిన కళాకారులు నాటి ప్రభువుల ఆదరణ ప్రోత్సాహంతో గొప్పగా విరాజిల్లారు. కానీ నేటి నవీన జీవన స్రవంతిలో యంత్రాలతో వేగవంతంగా రూపొందే పాశ్చాత విష సాంస్కృతికి బలైపోకుండా ప్రపంచానికే నాగరికత నేర్పిన మన దేశ సాంస్కృతిని కాపాడుతూ వారసత్వ కళలకు జీవం పోయాలని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఒక సమూహంగా ఏర్పడి హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగు అవుతున్న హస్తకళలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడంతో పాటు చేనేత కళాకారులకు జీవనోపాధిని కల్పిస్తూ జీవనోపాధిని పొందుతున్నారు. కొంతమంది యువతతో ఆర్.ప్రసాద్‌రావు ఒక స్వయం సహాయక కళాభారతి సంఘంగా ఏర్పాటు అయ్యారు. ఆయనతో పాటు జీవనోపాధి ఏర్పాటు చేసి హస్తకళ చేనేత రూపాలను అందుబాటులోకి తీసుకువస్తూ కళాకారుల సంక్షేమం కోసం కృషి చేసే ప్రయత్నంలో భాగంగా కళాకారులు తయారుచేసినటువంటి కళారూపాలను చేనేత వస్త్రాలను రాష్ట్రంలోని పలు ప్రముఖ స్థానాల్లో విక్రయకేంద్రాలను ఏర్పాటు చేశారు. విక్రయాలను జరపడం ద్వారా కళాకారులకు జీవనోపాధి పొందడమే కాకుండా వినియోగదారులకు నాణ్యవంతమైనవిగా, ధరల్లోనూ లాభపేక్ష లేకుండా ఉండేలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

ఆకట్టుకునే ప్రత్యేక వస్త్రాలు..

చేనేత కళాకారులు వేసిన దుస్తులు విక్రయ కేంద్రాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అందులో ప్రధానంగా పోచంపల్లి బెడ్‌షీట్లు, డ్రస్ మెటీరియల్స్, శారీస్, కళంకారి, ఖాదీ వస్త్రాలు, మంగళగిరి చేనేతలు, వరంగల్ టవల్స్, హైదరాబాద్ ఎంబ్రాయిడ్ చీరలు, బంజారా ఉత్పుత్తిలు, ఆయుర్వేద ఔషధాలు, గద్వాల చీరలు, జయపూర్ వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, మైసూర్ రోజ్‌వుడ్ ప్యానల్స్, కాశ్మీర్ శారీస్, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలలోని చేనేత వస్త్రాలు ఇక్కడ దొరుకుతాయి.

భారతదేశ సంస్కృతి, సాంప్రదాయల, మేళవింపు, గల హస్తకళలు, చేనేత వస్త్రాలు, కళాకారుల జీవన సౌందర్యాన్ని ప్రతీకలను మనమే కాపాడుకోవాలని కళాభారతి సంఘం అధ్యక్షుడు ఆర్. ప్రసాద్‌రావు తెలిపారు. నేటి నవీన యుగంలో అంతరించి పోతున్న చేనేత హస్తకళలను వెలుగులోకి తీసుకువచ్చి, తక్కువ ధరల్లో నాణ్యవంతమైన వస్త్రాలను అందజేయడం ఆనందంగా ఉందన్నారు. గత 15 సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా 200 పైగా ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, జైపూర్, రాజస్థాన్, తమిళనాడు తయారైన చేనేత కళాకారుల వస్త్రాలను, బొమ్మలను విక్రయదారులకు అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు.







కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు


నూతన కమిటీ సభ్యులతో విజయేందర్‌రెడ్డి

మదనాపురం : మదనాపురం కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని మండలాధ్యక్షుడు వంగూరు విజయేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. గ్రామాధ్యక్షుడిగా రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా జయప్రకాష్, ఎల్లయ్య, హనీఫ్ కోశాధికారి రవికుమార్, సంయుక్త కార్యదర్శి మన్యం, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, భాస్కరాచారి, శేఖర్, శాంతన్న, గౌరవ సలహాదారుడు రాంచంద్రయ్య, త్యాగరాజు, వెంకట్‌స్వామి, యుత్ ప్రసిడెంట్ ఫరూక్, బీసీసెల్ అధ్యక్షుడు తుప్పలన్న, ఎస్సీసెల్ అధ్యక్షుడుగా మోహన్, మైనార్టీ అధ్యక్షుడిగా లియాకత్, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా పెంటన్నలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు వేమన్న, బీసీసెల్ ఉపాధ్యక్షుడు రాంచంద్రయ్య, మైనార్టీ కార్యదర్శి ఖాజామైనోద్దీన్, మండల ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, మండల అధ్యక్షుడు మహేష్, ప్రచార కార్యదర్శి కుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

- సవాయిగూడెం గ్రామానికి సాగునీరు, తాగు నీరు అందించే వరకు శ్రమిస్తా..
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- దేవాలయ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు
- రామాలయం భూమి పూజలో పాల్గొన్న నిరంజన్‌రెడ్డి

రైతు గర్వించేలా వ్యవసాయాన్ని తీర్చిదిద్దుతాం..

వనపర్తి రూరల్ : జిల్లాలోని ప్రతి గ్రామానికి సాగునీరు, తాగునీరు అందించి రైతును గర్వించేలా వ్యవసాయాన్ని తీర్చిదిద్దుతామని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మండలంలోని స వాయి గూడెం గ్రామంలో శుక్ర వారం రాత్రి పల్లెబస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం శనివారం ఉదయం గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని వృద్ధులను అప్యాయంగా పలకరిస్తూ వారికి ప్రభుత్వ పథకాలు సరిగ్గా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీఆర్‌ఎస్ నాయకుడు జగదీశ్వర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ గ్రామానికి మొదటగా వచ్చినప్పుడు గ్రామస్తులు రామాలయం నిర్మించాలని కోరడంతో దానికి రూ.5లక్షలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించానని తెలిపారు. గ్రామానికి కాల్వల ద్వారా సాగునీరు చేరుతున్న దాని కింద 40శాతం మాత్రమే సాగు అవుతుందన్నారు. కానాయపల్లి నుంచి వచ్చే డీ-8 కాల్వ ద్వారా రేమొద్దుల నుంచి అంజనగిరి, చందాపురం, దత్తాయిపల్లి మరో కాల్వ ద్వారా నీటిని తీసుకొచ్చి గ్రామంలో 60 శాతం సాగులోకి తీసుకొస్తామన్నారు. వరి, వేరుశనగ పంటలే కాకుండా ఆకుకూరలు, కూరగాయాలు, పొలాల గట్ల వెంబడి కొబ్బరి, టేకు తదితర వాటిని పెంచుకోవాలని సూచించారు. రైతులు, ప్రజలకు జనవరి 1 నుంచి వ్యవసాయానికి 24 గంటల కరెంటును తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామాలలోని రైతులు పట్టణాలకు కావాల్సిన నిత్యావసరాలైన వాటిపై కూడా దృష్టి సారించి పంటలు సాగు చేయాలని తెలిపారు. జిల్లాలో స్ప్రింక్లర్ల పై పుల కోసం డీడీలు కట్టిన వారికి వెం టనే స్ప్రింకర్లు ఇప్పిస్తామన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్ధతులను అనుసరించి సాగు చేస్తే అధిక దిగుబడులను సాధించవచ్చునన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి వర్గానికి, కులానికి, వివిధ వృత్తులవారికి ప్రోత్సాహం ఇస్తుందన్నారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేపట్టని పథకాలను తెలంగాణ ప్రభు త్వం చేపడుతుందన్నారు. వచ్చే సీజన్ లో సాగు చేసే రైతుకు ఎకరానికి రూ.8 వేలు అందించబోతున్న రాష్ట్రం కూడా మనదేనని స్పష్టం చేశారు. జిల్లాలో ని ప్రతి గ్రామానికి సాగు నీరు వచ్చే వరకు నిరంతరం శ్రమిస్తానన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందలాంటే గ్రా మాలలోని ప్రతి ఒక్కరూ కలిసిఉంటేనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం గ్రామంలో చేపట్టిన రామాలయ భూమి పూజలో పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని ఆయన సూ చించారు. గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంకర్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రవి, సర్పంచుల సంఘం రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు మాణిక్యం, చిట్యాల వెంకట్‌రావు, రాజపేట సుదర్శన్‌రెడ్డి, పెద్దగూడెం ఎంపీటీసీ నర్సింహ్మ గౌడ్, రాము, మండ్ల కురుమూర్తి, బెబ్బులి ప్రేమ్‌కుమార్, న్యాయవాదులు చంద్రశేఖర్‌రావు, అశోక్ రావు, భాస్కర్‌రెడ్డి, గ్రామ టీఆర్‌ఎస్ నాయకులు నక్కరామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, బాలస్వామి, ఆంజనేయులు, స్వామి, రామకృష్ణనాయుడు, శ్రీనివాస్‌యాదవ్, గోవర్ధన్‌రెడ్డి, మాజీసర్పంచ్ సవాయిగూడెం గ్రామ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


సవాయి గూడెం గ్రామంలో పర్యటిస్తున్న నిరంజన్‌రెడ్డి


రామాలయ భూమి పూజలో పాల్గొన్న నిరంజన్‌రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ శ్వేతామహంతి

బాలల హక్కుల పరిరక్షణలో

గ్రామస్థాయి కమిటీలదే ముఖ్యమైన పాత్ర

- అవగాహనతోనే సాంఘిక దురాచారాలు రూపుమాపవచ్చు
- బాలల హక్కుల పరిరక్షణ కోసం మండలాల వారీగా కో-ఆర్డినేటర్లు
- కలెక్టర్ శ్వేతామహంతి

వనపర్తి విద్యావిభాగం : బాలల హక్కుల పరిరక్షణలో గ్రామస్థాయి కమిటీల పాత్ర ముఖ్యమైందని కలెక్టర్ శ్వేతామహంతి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని దాచలక్ష్మయ్య పంక్షన్‌హాల్‌లో శ్రామిక వికాస కేంద్రం, యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలల హక్కులను పరిరక్షించిందేకు గ్రామస్థాయిలో సర్పంచులు, ఏఎన్‌ఎమ్‌లు, అంగన్‌వాడీ, ఆశలు, పంచాయతీ కార్యదర్శులతో పాటు మిగతా 10 మంది సభ్యులు బాధ్యతతోనే పని చేస్తేనే విజయవంతమవుతుందన్నారు. అప్పుడే బాల్య వివాహాలను, బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపడంతో పాటు బాలల హక్కుల పరిరక్షణ సాధ్యమ వుతుందని అన్నారు. ప్రధానంగా జిల్లాలో భ్రూణ హత్యలు, బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, వలస వెళ్లే కుటుంబాల పిల్లలు తదితర సమస్యలు ఉన్నాయని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేసి వాటిని గుర్తించి గ్రామస్థాయిలో అవగాహనతోనే బాలల హక్కుల రక్షణ, సాంఘిక దురాచారాలు రూపుమాపడం సాధ్యమవుతుందన్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 45 బాల్యవివాహాలను నిలువరించగలిగామన్నారు. ప్రతి మండలానికి బాలల హక్కుల పరిరక్షణ కోసం ఒక కో-ఆర్డినేటర్‌ను ఏర్పాటు చేసి యూరిపోర్ట్‌కు మొబైల్‌ను అందజేసి ప్రత్యేక యాప్ ద్వారా యూనిసెఫ్, శ్రామిక వికాస కేంద్రంతో పాటు, జిల్లా కలెక్టర్‌కు ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేస్తామన్నారు. మండలానికి ఒకరి చొప్పున మొబైల్ యాప్‌ను అందజేశారు. అందరి సమన్వ యంతో జిల్లాలలోని కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు ఆమె సూచించారు. అదేవిధంగా ఎంపీపీ శంకర్‌నాయక్, డీఈవో సుశీందర్‌రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాసులు, డీపీవో వీరబుచ్చయ్యలు ప్రసంగించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి వరప్రసాద్, బాలల సంరక్షణ అధికారి రాములు, శ్రామిక వికాస కేంద్రం మేనేజర్ లక్ష్మణ్, కో-ఆర్డినేటర్ రవి, యూనిసెఫ్ నిర్వాహకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే ఖిల్లాకు సాగునీరు

- ఘణపురం బ్రాంచ్ కెనాల్ పనుల నిరంతరం పర్యవేక్షణ
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి సాగునీటితోనే భరోసా కల్పించేందుకు త్వరలోనే ఖిల్లాఘణపురం బ్రాంచ్ కెనాల్ ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మామిడిమాడ గ్రామంలో శనివారరం రాత్రి ఎంపీటీసీ నిరంజన్‌గౌడ్ నివాసంలో ఆయన పల్లె బస చేశాడు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ముఖ్య కార్యకర్తలు, నాయకులతో మాట్లాడి సాగునీటి గురించి చర్చించారు. ఆదివారం ఖిల్లాఘణపురంకు సాగునీరు వచ్చే ఎంజీకేఎల్ఐ ప్రధాన కాలువ నుండి ఖిల్లాకు సాగునీరు వచ్చే జీరో పాయింట్‌ను ఆయన సందర్శించనున్నారు. ముందుగా ఆయనకు మండల టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖిల్లాఘణపురం, అడ్డాకల్, పెద్దమందడి, ముసాపేటలకు 25వేల ఎకరాలకు సాగునీందించేందుకు రూ.109 కోట్లతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని త్వరలోనే రైతులకు సాగునీరు అందించి వారికి భరోసా కల్పిస్తామన్నారు. మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరందించేందుకు అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నామని అన్నారు. ప్రతి రోజు కాలువ పనులపై పర్యవేక్షణ చేస్తూ వేగవంతంగా పనులు చేయిస్తున్నామని అన్నారు. త్వరలోనే ఖిల్లాకు కుడి, ఎడమ కాల్వల నుండి అన్ని గ్రామాలకు సాగునీరు వస్తుందని అన్నారు. అదేవిదంగా ప్రభుత్వం రైతులకోసం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణనాయక్, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాళ్ల కృష్ణయ్య, సర్పంచు సామ్యనాయక్, నాయకులు క్యామ వెంకటయ్య, సత్యం, మదన్‌మోహన్, రంగారెడ్డి, రామాంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, సాయులు, రవి, వెంకటేష్, ఆంజనేయులుగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.